VISALAANDHRA Phone 6376

ఉదయం

Regd. No. H. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 227] విజయవాడ 28—11—1967 మంగళవారం [6 పేజీలు 12 పై.

"విశాలాంధ్ర" చందా వివరాలు

స్పెషల్ కన్సెషనురేటు నవంబరు ఆఖరు వరకు మాత్రమే

	ఏజెంటు ద్వారా		పోస్టు ద్వారా
సంవత్సరానికు.	రు. 40-00	...	రు. 45-00
6 నెలలకు	రు. 21-00	...	రు. 23-0
3 నెలలకు	రు. 11-00	...	రు. 12-00

100% టెరిలిన్ సూటింగులకు, షర్టింగులకు

లక్ష్మీ జనరల్ స్టోర్సు

గవర్నరుపేట • విజయవాడ

హైస్కూళ్ళలో ట్యూషన్ ఫీజుల హెచ్చింపుకు తెలంగాణా అంతటా తీవ్ర ప్రతిఘటన

జంటనగరాలలో విద్యార్థి ప్రదర్శనపై లాఠీచార్జి; 40మంది అరెస్టు

తీవ్ర దమనకాండను సైతం ఎదుర్కొంటూ సమైపోరాటం మరికొన్ని ప్రాంతాలకు విస్తరణ

పోలీసు అత్యాచారాలకు విద్యార్థి నాయకుని ఖండన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, నవంబరు 27

ట్యూషన్ ఫీజుల హెచ్చింపుకు నిరసనగా ఆకోబరు 19 వ తమ్మం జిల్లాలో ప్రజ్వరిల్లిన హైస్కూళ్ళ విద్యార్థి సమ్మె పోరాటం జంట నగరాలతో సహా అన్ని తెలంగాణా జిల్లాలకు వ్యాప్తి చెంది జయప్రదంగా కొనసాగుతున్నది నేటి ఉదయం జంటనగరాలలో ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు పాశవికంగా 12 మార్యాయాలు లాఠీఛార్జి జరిపారు 20 మంది విద్యార్థులు గాయపడ్డారు. ఇప్పటివరకూ 40 మందిని పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు

తెలంగాణాలోని వివిధ ప్రాంతాలనుండి అందిన సమాచారం ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లాలోని మక్తల్, దేవరకొండ హైస్కూళ్ళను కూడా సమ్మెపోరాటం వ్యాప్తి చెందింది. అన్నిజిల్లా హైస్కూళ్ళకేగాక, జంటనగరాలలోనూ విద్యార్థులు పోలీసు దమనకాండను సైతం లక్ష్య పెట్టక తమ న్యాయమైన డిమాండ్‌ల కొరకు సమ్మెను కొనసాగిస్తున్నారు.

ఖమ్మం, యాదగిరిపురం, మంథని మొదలగు చిన్న స్థానిక రైలు ప్రయాణాలు [illegible] విద్యార్థులు అంతరాయం కలిగించారని పోలీసులు కథనాలను తెలియజేశారు.

విద్యార్థులు, తమపాలిపైన దారితప్పిపోయే కళాశాలపైనా దాడిచేశారని పోలీసులు ఆరోపించారు.

48 రోజులకుపైగా తెలంగాణా అంతటా విద్యార్థులు ట్యూషన్ ఫీజు హెచ్చింపుకు వ్యతిరేకంగా సమ్మెసాగిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

రవాణాబంద్; షాపులమూత

జంటనగరాలలో నేటి ఉదయం బస్సులు అన్ని దుకాణాలు బంద్ అయినవి.

హైదరాబాద్, సికింద్రాబాద్, నిజామాబాద్, మహబూబ్‌నగర్ నాంపల్లి, మల్కాపేట, సైదాబాద్, కొత్తపేట, విజయనగర్ కాలనీ, వేగంబజార్, దూప్పీ బజార్, తెలంగాణ ప్రాంతాలలో లాఠీఛార్జి జరిగింది. ట్యూషన్ ఫీజు హెచ్చింపును 50 శాతం తగ్గిస్తామన్న ముఖ్యమంత్రి ప్రకటన అమోదయోగ్యంగాలేదని విద్యార్థులు అన్ని పాఠశాలలలోనూ సమ్మె సాగిస్తున్నారు.

మల్కాపేట గోల్కొండలో పోలీసుల పాశవికంగా లాఠీఛార్జి చేశారు.

పోలీసుల ఉధనాలు

హైదరాబాదు, నవంబరు 27

జంట నగరాల హైస్కూళ్ళ విద్యార్థులు రాళ్ళు రువ్వడం మూలంగా 80 శాతంగా అరటిపండ్లు లెక్కలేనన్ని ప్రైవేటు బండ్లు దెబ్బతిన్నాయనీ లోకల్ బ్రెడ్‌లను కూడా విద్యార్థులు విడిచిపెట్టలేదనీ కొన్ని షాపుల

పంజాబ్ 'శిఖండి' మంత్రివర్గ పదవీ ప్రమాణ స్వీకారం

చండీగఢ్, నవంబరు 27

బక్రవంతుడు కాంగ్రోహంచేసి కాంగ్రెస్ మద్దతుతో పంజాబ్ నూతన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీ లక్ష్మణ సింగ్ గిల్ నేడు తన మైనారిటి మంత్రివర్గ సభ్యుల చేత ప్రమాణం చేయించారు.

ముఖ్యమంత్రిగాక 6 గురు కేబినెట్ హోదా కలిగిన మంత్రులు, ముగురు స్టేట్ హోదా మంత్రులు, మరో ముగ్గురు డిప్యూటీ మంత్రులు ఈ మంత్రివర్గంలో వుంటారు.

కాబినెట్ మంత్రులు: మహాజన్‌రాం ప్రకాశ్‌దాస్, ప్రకాశ్‌సింగ్ మజితియా నిషాన్‌సింగ్ నహర్ మక్కర్, హర్‌భజన్‌సింగ్ డాక్టర్ జగజిత్‌సింగ్ పటేల్ ఇందర్‌పాల్ సింగ్ మంత్రులు: నాథ్‌సింగ్, రాజ ఇరేందర్‌సింగ్, జస్‌దేవ్‌సింగ్

డిప్యూటీ మంత్రులు: కర్నైల్‌సింగ్, సత్యాన్ర్‌సింగ్, సర్దార్‌సింగ్ కొహాలి.

వీరు నేడు రాజభవన్‌లో పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

పార్టీ ఫిరాయింపుల ఘనుడు!

నేను విదేశాలకు వెడుతున్నాను తిరిగివచ్చేలోగా ఎన్నిసార్లు పార్టీఫిరాయింపులు జరిగినా మన నాయకుని పదవిలో ఉన్నటు చెప్పు

— శంకర్సింగ్ సౌజన్యం

రాజ్యసభ నుండి ప్రతిపక్షాల వాకౌట్

హర్యానా, బెంగాల్ రాజకీయ పరిణామాలపై చర్చ సందర్భంగా

న్యూఢిల్లీ, నవంబరు 27

హర్యానాలో రాష్ట్రపతిపాలనను ప్రవేశపెడుతూ చేసిన ప్రకటనపై ప్రభుత్వం తీసుకవచ్చిన తీర్మానాన్ని కాంగ్రెస్‌పార్టీ హేతుబద్ధాన్ని విడదీసి పూర్తిగా తన న్యాయాలతో ఆమోదింపజేసుకో యత్నించడంలో ఆ తీర్మానాన్ని రాజ్యసభ ఆమోదం చేయడం ముందుగానే, రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేశారు.

బెంగాల్ బక్రవంతుడు ప్రభుత్వాన్ని తప్పు వ్యతిరేకించి రద్దుచేస్తే హోమ్ శాఖ కత్యాన్ని ప్రభుత్వాన్ని విరుంచుకంగా నెలకొల్పిన రాష్ట్ర గవర్నర్ రాజ్యాంగ విరుద్ధ దర్శను ఇండిస్తూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్తా సహా 10 మంది కలసి సంయుక్తంగా ప్రతిపాదించిన తీర్మానాన్ని కూడా కాంగ్రెస్ పార్టీ తన సంఖ్యా బలంతో త్రోసిపుచ్చింది

ఈ రెండు తీర్మానాలపై చర్చసందర్భంగా కేంద్రహోంమంత్రి శ్రీ దినేష్ సింగ్ కల్పించుకొని ప్రసంగిస్తూ, హర్యానా, పశ్చిమబెంగాల్ గవర్నర్‌ల చర్యలను సమర్థించారు. ప్రతిపక్షాలు తమవ్యతిరేక విమర్శనలను, కొంతమంది కేంద్రమంత్రులపైనే రకరకాలుగా ఆరోపణలు చేస్తున్నాయని ఆరోపించారు.

ప్రతిపక్షాలు బజారు రాజకీయాలకు దిగుతున్నాయని, గత కొంతకాలంగా కలకత్తాలో జరిగిన సంఘటనలు తనకు విచారాన్ని కల్గిస్తున్నాయని అన్నారు. అయితే ఆ సంఘటనకు పరిపక్షమందే పూర్తి బాధ్యత అని అన్నారు.

హర్యానాలో రాష్ట్రపతి పరిపాలన నెలకొల్పడంపైన జరిగిన చర్చకు కేంద్ర హోం మంత్రిత్వశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా సమాధానమిస్తూ, హర్యానాలో గానసమ్మేళన పార్టీల ఫిరాయింపు మితిమీరి పోయాయని, రాష్ట్ర పరిపాలనను ఆ పార్టీ ఫిరాయింపులు అసాధ్యం చేశాయని అన్నారు పశ్చిమ బెంగాల్, ఎంజాబ్‌లలో జరిగిన పార్టీ ఫిరాయింపులకు, హర్యానాలో సంభవించిన పార్టీ ఫిరాయింపులకు వ్యత్యాసమున్నదని అన్నారు.

కమ్యూనిస్టు సభ్యులు శ్రీ భూపేష్‌గుప్తా తన తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, మంత్రివర్గాలను రద్దుచేసే అధికారాన్ని గవర్నర్లకిచ్చే రాజ్యాంగసవరణను సమర్థిస్తున్నారని, పార్లమెంటుగాని వివరించవలసి వున్నదని అన్నారు.

ఈ వివాదాస్పద సమస్యలను సుప్రీం కోర్టుకు నివేదించడానికి కేంద్రం అనుమ

(మిగతా 6 వ పేజీలో)

కలకత్తాలో విద్యార్థుల ఉరేగింపు

కలకత్తా, నవంబరు 27

నేడు మధ్యాహ్నం కలకత్తా యూనివర్సిటీలో విద్యార్థులు సమావేశం జరిపారు. అనంతరం అమ్‌హర్స్ట్, బాలాజీ, మధుదాం బోల్లా వీధుల గుండా ఊరేగింపు జరిపారు.

అయితే మౌలాలీ సింగ్‌వద్ద పోలీసులు అడకాయించి తిరిగి వెళ్ళిపొమ్మని చెప్పగానే విద్యార్థులు శాంతియుతంగా వెనుదిరిగి పోయారు. కొందరు విద్యార్థులు ప్రేలుడు పదార్థాలు విసిరారని పోలీసులు ఆరోపిస్తున్నారు.

ఇంతకుముందెన్నడూ పట్టణంలో ఆందోళన లేమీలేవు. శాంతంగానే ఉన్నది. పట్టణమంతటా 144వ సెక్షను కొనసాగుతోంది.

అధికారభాషా సవరణ బిల్లు

లోక్‌సభకు సమర్పణ

న్యూఢిల్లీ నవంబరు 27

ప్రభుత్వ వ్యవహారాలకు, పార్లమెంటులోను ఇంగ్లీషును ఉపయోగించడాన్ని కొనసాగించే విషయమై కీ॥ శే॥ నెహ్రూ ఇచ్చిన హామీలకు చట్టబద్ధ గుర్తింపును కలిగించే అధికార భాషల [సవరణ] బిల్లు నేడు లోక్‌సభలో ప్రవేశపెట్టబడింది.

ఈ బిల్లు ప్రకారం హిందీయేతర రాష్ట్రాల ప్రజలు మార్పును కోరేవరకు పై అవసరాలకు ఇంగ్లీషును ఉపయోగించడాన్ని కొనసాగిస్తూ 1963 అధికారభాషల చట్టం సవరించబడుతుంది.

కొన్ని సందర్భాలలో హిందీతోపాటు ఇంగ్లీషును కూడా విధాయకంగా ఉపయోగించాలని ఈ బిల్లు నిబంధనను విధిస్తున్నది.

వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ శాఖలకు మధ్య, ప్రభుత్వ యాజమాన్యంలోని కంపెనీలకు, కార్పొరేషన్‌లకు మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలకు హిందీని ఉపయోగించే ఉద్యోగి విధాయకంగా ఇంగ్లీషు తర్జుమాను కూడా ఉపయోగించాలి ఇది అధికారాలలోని నిబంధనలు హిందీ పరిజ్ఞానాన్ని పొందే వరకు కొనసాగుతుంది.

బిల్లులోని నిబంధనల ప్రకారం ఈక్రింది వ్యవహారాలకు ఇంగ్లీషు, హిందీ-రెండింటిని వాడాలి.

1. కేంద్రప్రభుత్వం లేదా, ఒకటుంతిత్వశాఖ, ప్రభుత్వ శాఖ, ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్, కంపెనీ లేదా అటువంటి కార్పొరేషన్, కంపెనీల కార్యాలయాలు చేసే తీర్మానాలు సాధారణ ఉత్తర్వులు, ప్రకటనలు, లేదా ఇతర నివేదికలు పత్రికా ప్రకటనలు.

2. పార్లమెంటు ముందుంచే పరిపాలన సంబంధమైన లేదా ఇతర నివేదికలు, అధికార పేపర్లు.

3. కేంద్ర ప్రభుత్వం, లేదా ఒక మంత్రిత్వశాఖ, ప్రభుత్వ యాజమాన్యంలోని కార్పొరేషన్ లేదా కంపెనీలు చేసుకునే ఒప్పందాలు. జారీచేసే లైసెన్సులు పర్మిట్లు ప్రకటనలు, ఇతర రూపాలలోని టెండర్లు.

అధికార భాష చట్టు సవరణను వ్యతిరేకత

లోక్‌సభలో లిమాయే

పభ్యుతుల ప్రసంగం

న్యూఢిల్లీ, నవంబరు 27

1963 అధికార భాషాచట్టానికి సవరణ తెచ్చే బిల్లును ప్రవేశపెట్టడానికి అనుమతి యివ్వడాన్ని కాంగ్రెస్ సభ్యులు శ్రీ వీరగోవిందదాస్, యస్. యస్. ఎ. సభ్యుడు శ్రీ బుడులిమాయే నేడు లోక్‌సభలో వ్యతిరేకించారు

ఈ బిల్లు రాజ్యాంగానికి విరుద్ధమని వారు భయపడుతున్నారు.

హిందీయేతర ప్రజలు కోరుకున్నంత వరకు ఇంగ్లీషు భాష సహ అధికార భాషగా వుండాలన్న నెహ్రూ వాగ్దానాలను గౌరవం చేయడానికి వీలుగా యీ బిల్లును ప్రవేశపెట్టనున్నారు.

నవంబరు 29న గుంటూరులో అఖిల పక్ష బహిరంగ సభ

గుంటూరు, నవంబరు 27

పశ్చిమబెంగాల్, హర్యానాలలో కాంగ్రెసేతర ప్రభుత్వాలు రద్దుకు నిరసనగానూ కాంగ్రెసేతర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా కేంద్రంలోని కాంగ్రెస్ నాయకత్వం చేస్తున్న కుతంత్రాలకు నిరసనగానూ, నవంబరు 29 న ఇక్కడ గుంటూరులో అఖిలపక్ష నాయకత్వాన బహిరంగసభ జరుగనున్నది ఆ సభలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు ప్రసంగిస్తారు.

అమరజీవి మహమ్మద్ హుస్సేన్ స్మారకసభ

విజయవాడలో 28 వ తేదీన

విజయవాడ, నవంబరు 27

నవంబరు 28 వ తేదీసాయంత్రం 6 30 గంటలకు స్థానిక రామకృష్ణరావు పేట పవర్ హౌస్ గేటువద్ద కామ్రేడ్ హుస్సేన్ తమ స్మరణార్థం వజ్రణకమ్యూనిస్టు సమితి ఆధ్వర్యంలో బహిరంగసభ జరుగుతుంది.

కామ్రేడ్ హుస్సేన్ గత 15 సంవత్సరాలుగా పార్టీకి విశిష్టమైన సేవలొనర్చినవారు. ఈ నెల 16 న ఆయన ఇంటిపై కొందరు దుండగులు దాడిచేసి ఆయనను దారుణంగా హత్యచేసిన విషయం పాఠకులకు తెలిసిందే.

సభకుముందు 6 గంటలకు రామకృష్ణరావు పేటనుండి ఊరేగింపు ఉంటుంది. కామ్రేడ్స్ వి. వి. కృష్ణారావు (రాష్ట్ర కమ్యూనిస్టు కార్యదర్శి వర్గ సభ్యులు) దాసరినాగభూషణరావు (జిలా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి) సభలో మాట్లాడుతారు. అనంతరం కామ్రేడ్ వారిచే బహిరంగ సభ జరుపబడుతుంది.

జనవరిలో బ్రెజ్నెవ్ క్రిమియా యాత్ర

కైరో, నవంబరు 26

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నెవ్ వచ్చే సంవత్సరం జనవరిలో కైరో సందర్శించనున్నారు. ఈ విషయాన్ని అధ్యక్షుడు రిపబ్లిక్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు స్పష్టీకరించారు.

అయితే బ్రెజ్నెవ్ పర్యటన తేదీలు మాత్రం యింకా నిర్దిష్టంగా నిర్ణయించకోలేదు

కేరళ బహిరంగ ఆందోళనకులపై కేసులు రద్దు

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

తిరువనంతపురం నవంబరు 27

జూలై ఆగస్టు నెలలో కేరళలో జరిగిన బహిరంగ ఆందోళన సందర్భంగా నిర్బంధితులైన వారిపై ఉన్న కేసులన్నిటినీ ఆయా కోర్టులు అనుమతిపై రద్దుచేస్తూ కేరళ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది.

నేడు వెలువడిన ఒక అధికార ప్రకటనలో ఈ విషయం తెలుపబడింది

ఆందోళనలో అందోళన జరిపిన విద్యార్థి సంఘం డిమాండ్లలో ఇది ఒకటి.

రావల్పిండికి కిసింజర్ రాక

రావల్పిండి, నవంబర్ 27

పశ్చిమ జర్మనీ విదేశాంగ మంత్రి విల్లీ బ్రాంట్ కిసింజర్ నిన్న సింహళం నుండి రావల్పిండికి చేరారు.

విచక్షణాజ్ఞానంలేని గవర్నర్లు: కేంద్ర ఆదేశాలను మాత్రమే అమలుజరిపిన తీరు

బెంగాల్, హర్యానా గవర్నర్ల చర్యలపై వి. కె. కృష్ణమీనన్ నిశిత విమర్శ

తిరువనంతపురం, నవంబరు 27

పశ్చిమ బెంగాల్, హర్యానా రాష్ట్రాల గవర్నర్లు తమ విచక్షణా జ్ఞానాన్ని ఉపయోగించకుండా కేంద్రంనుండి వచ్చిన ఆదేశాల ననుసరించి మాత్రమే కాంగ్రెసేతర ప్రభుత్వాలను రద్దుచేశారని మాజీ రక్షణ మంత్రి వి. కె. కృష్ణమీనన్ నేడిక్కడ అన్నారు

గవర్నర్లు రిపోర్టు ఇచ్చినట్లు వదుగుడు పెడుతూంటే, వారు విచక్షణాజ్ఞానంలో వ్యవహరిస్తున్నారని ఎలాచెప్పగలం? వారు అనుసరిస్తున్నారని అదేగాలంగా వి విచక్షణాధర్మమనుకూడ అనిఅయన అన్నారు

పశ్చిమబెంగాల్ మంత్రివర్గాన్ని రద్దు చేయాలనే నిర్ణయం కలకత్తాలో చేయబడ్డ లేదు. ఆ నిర్ణయం ఒక పార్టీ సమావేశాలకోసం ఢిల్లీలో కేంద్రప్రభుత్వం చేసింది అని ఆయన చెప్పారు

బెంగాల్, హర్యానా గవర్నర్ల తర్కణ రాజ్యాంగ పద్ధతి వ్యతిరేకమైనట్టిది. బెంగాల్‌లో బక్రవంతుడు మంత్రివర్గాన్ని రద్దుచేసిన కొన్నిక్షణాలకే నూతన మంత్రివర్గాన్ని నెలకొల్పిన పద్ధతి రాజ్యాంగ విరుద్ధమైనట్టిది అని ఆయన అన్నారు.

జాతీయ సభ్యులు ఎన్నుకు ఏమీ కనవరాలో కేవలం అధికారం గవర్నరుకు లేదని ముఖ్యమంత్రి విశ్వాసం పై మాత్రమే గవర్నర్ జాతీయ సభ్యులు సమాధానపరచవలసి వుంటుంది అని ఆయన చెప్పారు.

ప్రజలకు ముఖంచూపజంకుతున్న బెంగాల్ 'శిఖండి' ప్రభుత్వం

కలకత్తా, నవంబరు 26

కాంగ్రెస్ వ్యతిరేక పెద్దలతో ఎన్నికై బక్రవంతుడు ప్రభుత్వంలో మంత్రిగావుంది. ఆ ప్రదా ప్రభుత్వానికి ద్రోహంచేసి తన అనుయాయులు, కాంగ్రెస్ సహకారంతో ముఖ్యమంత్రి పీఠాన్ని ఆక్రమించిన శ్రీ పి. సి. ఘోష్. ఈ నెల 29 వ తారీఖుతరువాత అసెంబ్లీ జరగనున్న సమావేశంలో ప్రజలను ముఖం చూపించగల లేక. జాతీయ సభలలో ప్రత్యేకమైన గ్యాలరీలో ప్రజలు రావియవచ్చని అన్నదే స్పీకర్‌కు తెలియపర్చినట్లు తెలుస్తున్నది.

పైగా ప్రస్తుత పరిస్థితి దృష్ట్యా, ప్రేక్షకులు నెమ్మదిగా, యీ సమావేశకాలం వరకూ రావివ్వడని గూడా డా॥ పి. సి. ఘోష్ స్పీకర్ శ్రీ శాసనసభ జరుపబోతున్న తీరుపై స్పీకర్ విమర్శ

విజయకుమార్ బెనర్జీని పేర్కొన్నారు.

ఈ విజయకుమార్‌విన్నా, నిన్న యాక్షన్ కమిటీలవారితో ప్రసంగిస్తూ యీ ప్రతిపాదనను పరిశీలించడానికి అంగీకరించానని చెప్పాడు. పరిస్థితి అసాధారణంగా వున్నదని విజయకుమార్ అన్నారు. ఈ రాష్ట్రమంత్రివర్గం మారిన విషయం ప్రజలకు, వార్తాపత్రికల ద్వారానూ రేడియో ద్వారానే తెలిసిందన్న విషయం గూడా మనం గుర్తించాలని శ్రీ బెనర్జీ అన్నారు.

ఆయన యింకా యిలా అన్నారు:

ముందటి మంత్రివర్గం రాష్ట్ర శాసనసభలో ఓడిపోలేదు. నూతన మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేసేటప్పుడు నన్ను అహ్వానించలేదు. మంత్రివర్గంమారిందని మీనాటి వరకూ నాకు అధికారపూర్వకంగా తెలుపలేదు అంటా 'తెరవెనుకనే' జరిగిపోయింది. ఈ పరిస్థితులలో శాసనసభ సమావేశ కాలంలో నూతనమంత్రి కార్యకలాపాలను చూసేందుకు ప్రజలకు అవకాశం యివ్వాలన్న విషయాన్ని పరిశీలించవలసి వుంటుంది."

తనపై పూర్తి విశ్వాసం వుందని, తనే స్పీకర్‌గా కొనసాగవలసిందని డా॥ పి. సి. ఘోష్ స్పీకర్‌కు విన్నవించుకొని విన్నవించినట్లు గూడా తెలుస్తున్నది.

శ్రీ బెనర్జీ, తనపదవే సమావేశానికే స్పీకర్‌గా వుంటానని, తనిష్టత్ విషయం తనకేమీ చెప్పలేదని, తెలిపినట్టు గూడా తెలుస్తున్నది.

తాను యిప్పటి రూలింగ్ పార్టీకి మిత్రుడు పశ్చిమబెంగాల్ ప్రభుత్వ పై అరియేలా వుండాలంటే అభిలషించవలసిందిగా గూడా గవర్నర్ ముఖ్యమంత్రికి తెలిపినట్లు తెలుస్తున్నది.

శాసనసభ ప్రతిష్ఠ హక్కులను నిలిపివేయకుండా, వాటి పరిరక్షణకుగా పనిచేసి పరిత్యాగం చేయకుండా శ్రీ బెనర్జీ తెల్పారు.

చెరకు ధర టన్ను 1కి రు 125 వుండాలి

ఉత్పత్తిదార్ల డిమాండ్

హైదరాబాద్, నవంబరు 27

చెరకుధర టన్ను 1కి 125 రూపాయలుగా నిర్ణయించాలని చెరకు ఉత్పత్తిదార్లు నిన్న డిమాండ్ చేశారు.

రాష్ట్రవ్యవసాయ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి చెరకు ఉత్పత్తిదార్లు, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ అధికార్ల సమావేశాన్ని ఏర్పాటుచేసిన సందర్భంగా చెరకు ఉత్పత్తిదార్లు తమపుట్టి రైతుసంఘం (ఎఫ్ఎల్ కార్యదర్శి శ్రీ వై. వి. కృష్ణారావు మాట్లాడుతూ ఈ డిమాండ్ చేశారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ ఏ. నారాయణ రెడ్డి, శ్రీ వెంకట సూర్యారావు (సామర్లకోట) యస్. లవవారి (పిఠాపురం) ప్రభృతులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సహకార ఎండదార ఫ్యాక్టరీల మేనేజింగ్ డైరెక్టర్లు, ఎలు.టు ఫ్యాక్టరీల మేనేజిమెంటు ప్రతినిధులు కొందరు ఈ సమావేశానికి హాజరయ్యారు.

దేశంలో చెరకు కొరతకు కారణమయిన ప్రభుత్వ విధానాన్ని శ్రీ కృష్ణారావు మాట్లాడుతూ సమీక్షించారు.

బహిరంగ మార్కెట్‌లో పంచదార ఉత్పత్తిదార్లు అమ్ముకునే 40శాతం ఉత్పత్తుల ద్వారా వచ్చే ఆదాయం లాభాల్లో గణనీయమైన భాగం చెరకు ఉత్పత్తి దార్లకు రావాలని శ్రీ కృష్ణారావు చెప్పారు.

ప్రతిటోలా బహిరంగ మార్కెట్‌లో పంచదార ఉన్నకి రు 450 పైగా వుందని అన్నారు.

మహారాష్ట్రలో టన్ను చెరుకుకు 180, హర్యానాలో 125, ఉత్తరప్రదేశ్‌లో 150, యివ్వటానికి మిల్లు యజమానులు అంగీకరించారు.

మన రాష్ట్రంలోనే ఉణుకు కనకామి మిల్స్, అనకాపల్లి ఫ్యాక్టరీలు 100, 105 రూపాయలు యిస్తామని చెప్పాయి. అందు పౌరి మిల్లులు 130 నుంచి 150 రూపాయల వరకు యిస్తున్నాయి.

మార్కెట్‌లో బెల్లానికి హెచ్చుధర. పెరిగిన ఉత్పత్తి అదుపుచేస్తూ టన్ను చెరకు ధర 125 రూపాయలుగా నిర్ణయించటం సబబని శ్రీ కృష్ణారావు పేర్కొన్నారు.

శ్రీ నారాయణరెడ్డి కేంద్ర ప్రభుత్వ ప్రణాళిక వివరిస్తూ టన్నుకు రు. 125 ధర వుండాలని కోరారు.

వ్యవసాయమంత్రి శ్రీ తిమ్మారెడ్డి జవాబు చెప్తూ మంత్రివర్గం త్వరలోనే ఈ విషయమై ఏదోఒక నిర్ణయం చెస్తుందని అన్నారు.

ఆర్.టి.సి.ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

హైదరాబాద్, నవంబరు 26

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మద్దుల మొహియుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీ రంగారావుల నాయకత్వాన ప్రతినిధివర్గం ఒకటి ఈ రోజు ఆర్. టి. సి చైర్మన్ శ్రీ ఎస్. ఎ. అయ్యంగార్‌ను కలుసుకుంది.

ఇటీవల జరిగిన సమ్మె అనంతరం కార్మికులకు, కార్పొరేషన్‌కు మధ్య సంబంధాలు అంతబాగా లేవని. ఈ సంబంధాలను మెరుగుపర్చాలని వారు శ్రీ అయ్యంగార్‌ను కోరారు, అందుకు అనుగుణంగా, వేతనాల సవరణ, ప్రతీకరణ, కరువు భత్యం పెంపు తదితర సమస్యలను కార్పొరేషన్ వెంటనే పరిష్కరించాలని వీరు కోరారు.

ఈ వ్యవహారాలను వీలైనంత త్వరలో పరిశీలించగలరని శ్రీ అయ్యంగార్ హామీ యిచ్చారు.

ఉపాధ్యాయులకు విద్యామంత్రి హామీ

రిటైర్ అయ్యే ఉపాధ్యాయులకు సౌకర్యాలను కలిగిస్తారట

హైదరాబాద్, నవంబరు 26

ఉపాధ్యాయులు రిటైర్‌మెంటు వయస్సు పరిమితిని ప్రభుత్వం 60 సంవత్సరాలనుంచి 55 సంవత్సరాలకు తగ్గించి నందువల్ల ఉపాధ్యాయులలో ఏర్పడిన భయ సందేహాలను విద్యామంత్రి శ్రీ టి వి. రామారావు నిన్న కలుసుకున్న ఉపాధ్యాయ ప్రతినిధులు వివరించారు.

శ్రీ రామారావు కలుసుకున్న వారిలో ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు - యుతులు వి.శేషయ్య, కె జనార్దనరావులు వున్నారు.

ఉపాధ్యాయులను రిక్త హస్త స్థితిలో రిటైర్ చేయటం జరగదని, వారికి గృహ వసతి, తదితర సౌకర్యాలను కలుగుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ రామారావు అన్నారు. విద్యా బోధనాస్థాయి పెరిగేటట్లుగా ఉపాధ్యాయులు మారాలని ఆయన కోరారు.

ఆర్. టి. సి. హౌసింగ్ కో-ఆపరేటివ్ సంస్థ సమావేశం

హైదరాబాద్, నవంబరు 27

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో హౌసింగ్ కోఆపరేటివ్ సంస్థ సమావేశం ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది.

సమ్మెకు తెలంగాణా ఎన్.జి.ఓ.ల నిర్ణయం

యూనియన్ అధ్యక్షుని ప్రకటన

హైదరాబాద్, నవంబరు 25

తమ కోర్కెల సాధనకు తెలంగాణా ప్రాంతానికి చెందిన 80 వేల ఎన్. జి. ఓలు ప్రత్యక్ష కార్యాచరణకు సిద్ధంగా వున్నట్లు యూనియన్ అధ్యక్షులు కె. ఆర్. అహ్మద్ నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

ఆంధ్రప్రాంత ఎన్. జి. ఓల సంస్థతో తమ సంస్థ ఏమి సంబంధంలేదనీ, ఎందుకనగా అది ఉద్యోగస్థుల సంస్థగా గాక కొందరు కాదన్న వ్యక్తులకు వేదికగా మారిందని కాబట్టి అహ్మద్ అన్నారు.

డిసెంబరు మధ్య కాలంలో యూనియన్ కార్యవర్గం సమావేశమై తెలంగాణా పన్నెండు జిల్లాల్లో సమ్మె చేసేందుకు కార్యక్రమాన్ని రూపొందిస్తుందని ఆయన తెలియజేశారు.

తమ ఉద్యోగ విషయాలను ఆంధ్రప్రాంత ఉద్యోగ విషయాలకు సంబంధించనవి. తెలంగాణా ప్రాంతంలో ఎక్కువగా ఆంధ్ర ప్రాంతంవారికి ఉద్యోగావకాశం అవుతున్నదని అన్నారు.

తెలంగాణా ఎన్. జి. ఓ. యూనియన్‌ను ఆంధ్రా యూనియన్‌తో కలపాలన్న ప్రభుత్వ (సర్కార్ కార్యదర్శి శ్రీ యం. టి. రాజు యోచనను తాను తిరస్కరించినట్లు ఆయన తెలియజేశారు.

ముఖ్యమంత్రి తమ బ్రిటన్ పర్యటన నుండి వచ్చిన తరువాత తమ కోర్కెలపట్ల తానుమాత్రమే వ్యవహరిస్తారని శ్రీ అహ్మద్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

తెలంగాణా ప్రాంతానికి చెందిన అన్ని జిల్లాలు, తాలూకాల ఎన్. జి. ఓ. శాఖలు ఐక్యంగా నిలబడి తమ ఆందోళనను ప్రతిపాదించే శక్తులను వమిగట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

చర్మ కారుల వేతనాలు

పరిశీలించటానికి ఉపసంఘం ఏర్పాటు

హైదరాబాద్, నవంబరు 25

కర్మకార పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల స్థితిగతులను పరిశీలించటానికి వేతనాలను పునర్నిర్ణయం చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం ఒకఉపసంఘాన్ని నియమించింది.

కానన సభ్యులు శ్రీ వి. రామారావు ఈ సంఘానికి అధ్యక్షత వహిస్తారు.

కానన సంబంధి సభ్యులు శ్రీయుతులు కె. సుబ్రహ్మణ్యం, ఎస్. వి. జగన్నాథం, శ్రీయుతులు టి. రాజకోటాంబారావు. ఆర్. పిచ్చయ్య, ఏ. అప్పలస్వామి. జి. రాధాకృష్ణలు ఇందులో సభ్యులుగా వుంటారు.

కరీంనగర్ జిల్లా లేబర్ ఇన్‌స్పెక్టర్ ఎక్స్ ఆఫీషియో కార్యదర్శిగా వుంటారు. ఈ సంఘం 3 నెలలో తన నివేదికను ప్రభుత్వానికి సమర్పిస్తుంది.

శాసనసభ రంగంలో పార్టీల మార్పిడివల్ల నష్టం

శ్రీ సేన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 26

శాసనసభా రంగంలో తరుచు పార్టీలు మారే ఎద్దతిని నివారించకుండా కొనసాగనిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకే అది ప్రమాదకారి అవుతుందని, ఎన్నికల ప్రధానసంఘం తయారవుతాయని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ యస్. పి. సేన్ నేడిక్కడ హెచ్చరించారు.

వయోజనటు హక్కుగురించి శ్రీ సేన్ మాట్లాడుతూ "అన్ని సూ కాదు. విద్యాపరమైన కక్షలు శాసనసభా రంగంలో పార్టీల మార్పిడి జరిగితే దానికి అవ్యవస్థకరం వుండవచ్చు లేదు.

కాని ఇటీవల మనదేశంలో జరిగిన పార్టీల మార్పిడులలో అత్యధిక భాగం వ్యక్తిగత కారణాలతో జరిగినవే" అని అన్నారు.

ఇలాంటి వ్యక్తిగతకారణాలతోరంగులుమార్చే వారికి సూ తాలన్నా, కార్యక్రమం అన్నా, ఏధాంతాలు, విధానాలన్నా సంబంధం లేదని స్పష్టం అవుతున్నది. ఇలా రంగులు మార్చే వారికి జాతీయ ప్రయోజనాలతో ప్రమేయం లేదు" అన్నారు.

ఈ పరిస్థితి కొనసాగితే ఇటువంటి ప్రమాదం నుండి యావత్తుజాతి సత్వరపాలవుతుందని అన్నారు. 17 ఏండుగా భారతప్రజలు సర్వజనీన వయోజన ఓటింగ్ హక్కును అనుభవిస్తున్న ప్రజాస్వామ్యంలో ఎలా మెలగాలో తెలుసుకోలేకపోయారని అనుకుంటారని అన్నారు.

శాసనసభా రంగంలో పార్టీల మార్పిడిని అరికట్టడానికి తరుచుగ దర్యలు తీసుకోవటానికి ముందు, వెంటనే ప్రయత్నాలు చేయాలని అన్నారు.

దేశంలోని రాజకీయపార్టీలు క్రమశిక్షణతో పనిచేసి, తమ సభ్యులపైగట్టి క్రమశిక్షణను

ధాన్యసేకరణ పథకానికి తూట్లు పొడుస్తున్న పి. సి. ఘోష్

రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్త విమర్శ

న్యూఢిల్లీ, నవంబరు 27

బెంగాల్‌లో క్రొత్తగా అధికారం చేపట్టిన పి. సి ఘోష్ ప్రభుత్వ ధాన్యసేకరణ పథకానికి తూట్లుపొడవటానికి ప్రయత్నిస్తున్నదని కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ భూపేష్ గుప్త నేడు రాజ్యసభలో విమర్శించారు.

బెంగాల్‌కు సరిగా ఆహారధాన్యాలను సరఫరా చేయక పోవటానికి కారణం కేంద్రంలో అధికారంలోవున్న కాంగ్రెసు పార్టీ తుచ్ఛ రాజకీయ లక్ష్యాలే కారణమని పురోగమనశక్తులు శ్రీ చిత్తరోసు విమర్శించారు

బెంగాల్‌లో ఆహారపరిస్థితిపై రాజ్యసభలో నేడు ప్రశ్నలపరంపరలో కాం గెస్. కమూనిస్టు సభ్యులమధ్య వాడోనవాదాలు జరిగాయి

పంజాబు, హర్యానా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో కొత్త పంట చేతికివస్తున్న దృష్ట్యా సమీప బెంగాల్‌కు ఎక్కువగా ఆహారధాన్యాలను కేంద్రం సరఫరా చేస్తుందనీ బెంగాల్‌లో ఆహార పరిస్థితి మెరుగు పడగలదనీ, ఆహార సహాయ మంత్రి శ్రీ ఎ. పి. షిండే ఈ సందర్భంలో అన్నారు.

బెంగాల్ గవర్నర్ చర్యకు ఒరిస్సా విద్యార్థుల ఖండన

భువనేశ్వర్, నవంబరు 26

బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసిన రాష్ట్ర గవర్నర్ ధర్మవీర చర్యలను ఈ రోజు సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభ ఖండించింది. స్థానిక విద్యార్థి ఫెడరేషన్ ఏర్పాటు చేసింది కమ్యూనిస్టు కానన సభ్యుడు శ్రీ లోకనాథ్ పాండ ప్రసంగిస్తూ అజయ్ ముఖర్జీ మంత్రివర్గం బర్తరఫ్ చేయటం సంఘటనగా రాజ్యాంగబద్ధం కాదని అన్నారు.

కాంగ్రెసేతర మంత్రివర్గాలను కేంద్ర ప్రభుత్వానికున్న అనహస్తుత దీనివల్ల వెల్లడైందని అన్నారు.

సభకు విద్యార్థి నాయకుడు శ్రీ కారదా కుమార్ అధ్యక్షత వహించారు.

బ్రిటన్‌లో హైకమిషనర్ నియామకం

లోక్‌సభలో స్వతంత్ర పార్టీ సభ్యుల రభస

ప్రభుత్వ చర్యకు ప్రధాని సమర్థన

న్యూఢిల్లీ, నవంబరు 27

అల్లాబాద్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి శ్రీ యస్ యస్ ధావన్‌ను లండన్‌లో భారత హైకమిషనర్‌గా నిర్ణయించడం పట్ల స్వతంత్రపార్టీ నూతన ప్రధాన కార్యకర్త శ్రీ దండేకర్ ఈరోజు లోక్‌సభలో తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు

శ్రీ ధావన్ బ్రిటిష్ వ్యతిరేకి అని, అటువంటి వ్యక్తిని, బ్రిటన్‌లో భారత రాయబారిగా నియమించడం ఉభయ దేశాల సద్భావం అభివృద్ధికి తోడ్పడదని శ్రీ దండేకర్ శ్రీ రంగాలు వాదించారు.

బ్రిటన్ జాబితాను లండన్‌లో మన రాయబారిగా నియమించాలనేది స్వతంత్రపార్టీ సభ్యుల అభిమతమా? అని కమ్యూనిస్టు సభ్యుడుడాక్టర్ రణజీత్ సింగ్ ప్రశ్నించారు.

శ్రీ ధావన్ నియామకాన్ని ఇందిరాగాంధి గట్టిగా సమర్థించారు. వివిధ రంగాలలో రాయబారుల్ని నియమించే అధికారం ప్రతిపక్షంతో ప్రభుత్వం సంప్రదించాల్సిన సూచనను తిరస్కరించారు.

శ్రీ ధావన్ తన సూచన పాద్యతలను సమర్థవంతంగా నిర్వహించగలరనే విశ్వాసాన్ని ఇందిరాగాంధి వ్యక్తం చేశారు.

ధావన్ నియామకం విషయాన్ని సభలో ప్రస్తావనకు తెచ్చిన శ్రీదండేకర్ మాట్లాడుతూ 1966 జనవరినుండి శ్రీధావన్ బ్రిటిష్ వ్యతిరేకి అని వ్యాసం వ్రాస్తూ బ్రిటన్ వ్యతిరేక భావాలను వ్యక్తంచేసిన సంగతి ప్రభుత్వానికి తెలుసా? అని ప్రశ్నించారు.

ధావన్ వ్రాసిన వ్యాసభాగాలను శ్రీదండేకర్ కాగ్రెస్‌లో సభలో చదివారు. అయిన చదివిన మాటలు యిలా వున్నాయి:

'బ్రిటన్ ప్రయోజనాలను గురించి నేనూ ఊహించలేదు. బలహీనపడుతూ వున్న భారతదేశం అభివృద్ధికి బ్రిటన్ వ్యతిరేకం అన్న సంగతి అయిన గుర్తించలేదు ... నేను ఊహించినంతమట్టుకు భారత, బ్రిటన్‌ల స్నేహానికి భవిష్యత్ లేదు కారణం ఏమంటే భారత దేశం బలహీనమైన, దేశంగా వుండటం బ్రిటన్ తన ప్రయోజనాలకు హానికరమని భావిస్తున్నది. భారత దేశం విచ్ఛిన్నమయితే బ్రిటన్ ఏమాత్రం చేదనపడదు."

భారత - పాకిస్తాన్ సంక్షుణ్ణ పరిస్థితి యందు భారతదేశమే దూకుడుతనం చేసిందని బ్రిటిష్ ప్రధాని విల్సన్ ప్రకటన చేసిన సందర్భంలో, శ్రీ ధావన్ అభిప్రాయాలను అమలు జరిపితే చాలా ప్రయోజనం వుండుందని అన్నారు.

ఒక పార్టీని పదిలపర్చిన వారిని మరో పార్టీ తన చేజుకోరాదని అన్నారు.

కానన సభ రంగంలో రంగులు మార్చే వారికి రెండోసారి ప్రజలు ఓట్లు వేయకుండా వుంటే ఇది కట్టడుతుందని అన్నారు.

శ్రీ ధావన్ తన వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తంచేశారని ఇందిరాగాంధి చెప్పారు.

ఏ సందర్భంలో ఆ మాట అన్నారో గమనించకుండా వక్తలు గుడ్డిగా నిర్ధారణలకు రావటం మంచిదికాదని" ఇందిరాగాంధి హెచ్చరించారు.

శ్రీ ధావన్‌ను గాక మరొకరిని బ్రిటన్‌లో మన రాయబారిగా నియమించే ప్రతిపాదన లేదని స్పష్టం చేశారు

ఇందిరాగాంధి ఇంకా ఇలా అన్నారు: "స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మనలో చాలామంది ఏకోన్నత సందర్భంలో బ్రిటిషు వ్యతిరేక అభిప్రాయాలను వ్యక్తం చేసినవారమే"

శ్రీ రంగా: జాతీయ ఉద్యమంలో శ్రీ ధావన్ పాల్గొన్నారా?

ఇందిరాగాంధి: ఆయన చెప్పినట్లు వెళ్ళక పోతే వెళ్ళక పోవచ్చు. కాని జాతీయ ఉద్యమానికి సహకరించి వుండాలి.

భారత దేశం స్వేచ్ఛ సమయంలో వున్నప్పుడు ఎవరికి అన్యాయం చేసిన వారిని అందించితే అది తప్పా? అని కమ్యూనిస్టు కాంగ్రెసభ్యులు దండేకర్‌ను ప్రశ్నించారు.

కొన్ని దేశాల తొత్తుల్ని మాత్రమే భారత ప్రభుత్వం రాయబారులుగా నియమించాలా? అని అడగాడు

స్వతంత్రపార్టీ సభ్యులకు మిగతా ప్రతిపక్ష సభ్యులకు ఈ దశలో వాగ్వివాదం జరిగింది.

శ్రీ యస్ యస్ దెబర్తి స్వతంత్రపార్టీ సభ్యుల్ని ఉద్దేశించి ఏదో ప్రశ్న అడగబోతుండగా స్పీకర్ శ్రీ సంజీవరెడ్డి జోక్యం చేసుకొని, "మీ ప్రశ్నకు శ్రీ రంగా జవాబు చెప్తారు. ఆయనకు మీరు జవాబుచెప్పండి." అని సభ్యులకు అన్నారు

బస్సు ప్రమాదంలో ఒక స్త్రీ మరణం

పోరుమామిళ్ళ, నవంబరు 26

కడపజిల్లా కలసపాడుమండి రాజంపేటకు పోతున్న బస్సుకు నవంబరు 22 న ఇరవై పేటవద్ద ప్రమాదం సంభవించగా ఒక స్త్రీ బస్సుమండి కిందపడి అనుమతిలో చేర్చిన తర్వాత మరణించింది. ఇతర ప్రయాణీకులకు స్వల్పగాయాలు తగిలాయి. తమిళ నడవరం గ్రామంలో మెదర్నిలో అని స్థలంలో పోలీసులు ప్రమాద కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

పశ్చిమ పాకిస్తాన్ మాజీగవర్నర్ హత్య

తండ్రికొడుకుల మధ్య కాల్పుల్లో

రావల్పిండి నవంబరు 26

పశ్చిమ పాకిస్తాన్ మాజీగవర్నర్ నవాబ్ అమీర్ మొహమ్మద్‌ఖాన్ అతని స్వంత కుమారుడికి తుపాకి కాల్పులకొన్న నిన్న ఇక్కడకు 50 మైళ్ల దూరంలోని కాలాబాగ్‌లో మరణించారని నేడు ప్రకటించబడింది

1966 అక్టోబరులో తన పదవికి రాజీనామా ఇచ్చేంతవరకూ మొహమ్మద్ ఖాన్ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు కుడిభుజంగా పనిచేశారు. అయితే ఉభయుల మధ్య అభిప్రాయభేదాలు మూలంగా ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

నవాబ్ అతనికొడుకుపై మూడు తూటాలు పేల్చారని గాయపడ్డ కుమారుడు తిరిగి తండ్రిని తుపాకితో కాల్చాడని సమాచారం తెలుపుతోంది.

యు. పి. మంత్రివర్గం నుండి పి.ఎస్.పి.మంత్రి వైదొలగే యోచన

లక్నో, నవంబరు 26

రాష్ట్ర పి.ఎస్.పి కార్యవర్గ సిఫారసు పి.ఎస్.పి. జాతీయ కమిటీ ఆమోదించిన పక్షంలో ఉత్తరప్రదేశ్ మంత్రివర్గం నుండి పి. ఎస్. పి మంత్రి వైదొలగనున్నట్లు నేడు తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్ పి. ఎస్. పి. కార్యవర్గం నేడిక్కడ సమావేశమై రాష్ట్ర కాంగ్రెసేతర ప్రభుత్వ కార్యక్రమాలను సమీక్షించిన అనంతరం ప్రభుత్వంనుండి పార్టీప్రతినిధి వైదొలగాలని నిర్ణయించినట్లు అనుమతించవలసిందిగా జాతీయ కమిటీకి విజ్ఞప్తి చేసింది

అయితే కాంగ్రెసేతర ప్రభుత్వానికి పి.ఎస్.పి. తనమద్దతు నివ్వగలదని కాంగ్రెసేతర ప్రభుత్వపక్షానికి దారితీసే ఏదర్యనగాని, కాంగ్రెస్ తిరిగి అధికారంలోకి వచ్చే ఏ ఉద్యమగాని పైకొన బోదని ప్రకటించారు.

కలకత్తాలో ప్రశాంతత

కలకత్తా, నవంబరు 26

ఐక్యసంఘటన మంత్రివర్గం బర్తరఫ్ వార్త వెలువడిన మరుక్షణం నుండి పెద్ద విధ్వంసం ప్రదర్శనలు, పోలీసు కాల్పులు, దాష్పాయువు ప్రయోగాలు లాఠీఛార్జీలతో కలవంచి రోజున కలకత్తా నగరంలో. నగర శివార్లలో ఈరోజు ప్రశాంత వాతావరణం ఏర్పడింది.

ఈ రోజు రోడ్లపై వాహనాలు మామూలుగా తిరుగుతున్నాయి. నగరంలో ఎక్కడా ఎలాంటి దుష్టఘటనలు లేవని పోలీసు అధికార్లు చెప్పారు. నగరంలోని అన్ని ప్రాంతాలలో కర్ఫ్యూ ఉత్తర్వులను రద్దుచేశారు.

ఘోష్ సంగతాని తిరుగు

రాష్ట్ర ప్రజల్ని హింసాదర్శనకు పురిగొల్పవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. సి ఘోష్ ఈ రోజున ప్రకటన చేశారు.

తాను మాజీ ఉపాధ్యాయుడనీ అనీ విద్యార్థులంటే తనకి అపరిమితమైన ప్రేమ వుందనీ, తెలివిగల ప్రతిపక్షార్థి ఉద్యమకు ఆర్థిక కారణాలవల్ల విఘాతం కలగాదనేది తన అభిమతమని చెప్పుకున్నారు.

నిన్న మొన్నటివరకు వదలవంరక్షకులుగా వున్న వ్యక్తులే ప్రజల్ని హింసా దర్శనకు పోత్సహిస్తున్నారని ఆరోపించారు.

పాక్-చైనా బిడారు మార్గ ఒప్పందం

పరిశీలిస్తున్నట్లు లోక్‌సభలో మంత్రి సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 27

గిల్గిట్ ప్రాంతంగుండా ఉన్న పాత బిడారు మార్గాన్ని ప్రారంభించడానికి సంబంధించి గత అక్టోబర్‌లో చైనా - పాకిస్తాన్ దేశాలు కుదుర్చుకున్న ఒప్పందంలోని విషయాలను భారత ప్రభుత్వం జాగ్రత్తగా పరిశీలిస్తున్నదనీ, దానికి అవసరమైన దర్యాప్తు తీసుకోగలదని లోక్‌సభలో నేడు విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ వి. ఆర్. భగత్ ప్రశ్నలకు సమాధానం చెబుతూ వెల్లడించారు

శ్రీ ఆర్.యస్. విద్యార్థి ప్రశ్నకు సమాధానం చెబుతూ యీ విషయం చెప్పారు.

మరో అనుబంధ ప్రశ్నకు సమాధానం చెబుతూ శ్రీ భగత్ లక్షదీవులపాలిట విదేశ చేసే చైనా వస్తువులు దిల్లీలోలభ్యమవుతున్నాయని తాను అనుకోవడం లేదు అన్నారు.

అయితే దొంగ రవాణా జరుగకుండా తగుదర్యదు తీసుకోవలసివున్నాయని అయన సమాధానం చెప్పారు.

నవంబరు 20న జబ్బలపూర్ గవర్నర్ సతీ ఎజీ శ్రీమతి పార్వతి తాయమ్మ 'గీతా మహిళా సంఘం' కి ప్రారంభోత్సవం జరిపారు.

నవంబర్ 29 'నిరసన దినం' జయప్రదం చేయండి

పార్టీశాఖలకు, అభ్యుదయ రాజకీయ పార్టీలకు శ్రీ రాజశేఖరరెడ్డి విజ్ఞప్తి

హైదరాబాదు, నవంబరు 27

బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని కూల్చివేసి, దాని స్థానే మైనారిటీ ప్రభుత్వాన్ని, ఏర్పాటు చేసిన కేంద్ర కాంగ్రెస్, బడాపారిశ్రామికులు, రాష్ట్ర గవర్నర్ ధర్మవీర చర్యలకు, ప్రతిగా యీ నెల 29న నిరసన దినాన్ని జయప్రదం చేయవలసిందిగా, కమ్యూనిస్టుపార్టీ శాఖలకు, అభ్యుదయకర రాజకీయ పార్టీలకు రాష్ట్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ యస్. రాజశేఖరరెడ్డి నేడొక ప్రకటనయిస్తూ విజ్ఞప్తి చేశారు

శ్రీ రాజశేఖరరెడ్డి తన ప్రకటనలో యింకా యిలా తెలియజేశారు.

కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బహిరంగ పోకడలు, దారికిదొమ్మి అయినా సరే బెంగాల్ గవర్నర్ శ్రీ ధర్మవీర చర్యల వల్ల మైనారిటీ ప్రభుత్వాన్ని దక్కనివ్వకపోవడం అప్రజాస్వామికం అని ఖండించారు.

ఈ దర్యకు ప్రజాతంత్ర వాదులు మొత్తంగా బండిచారి. సంగతి కేంద్రపరిపాలన వారందరికీ, ప్రజాతంత్ర సంస్థలన్నింటికీ యిదొక సవాల్.

పరిమితంగానైనా మనకున్న ప్రజాస్వామ్యాన్ని భారతదేశంలో యే పాంతంలో నైనా రక్షించుకునేటి పనం పూనుకోవాలి. ఈ అవసరాన్ని పురస్కరించుకునే, ప్రతిపక్ష నాయకులు శ్రీ నాంబూ, శ్రీ రామమూర్తి యస్. యం పిస్టీ, అఖిల భారత ట్రేడ్ యూనియన్ కేంద్రాల నాయకులు నవంబర్ 29 న భారతదేశ వ్యాపితంగా నిరసన దినాన్ని పాటించవలసిందిగా పిలుపు యిచ్చారు

ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి నగరంలోనూ యీ నిరసన దినాన్ని పాటించవలసిందిగా కమ్యూనిస్టు పార్టీ అన్ని శాఖలను, అభ్యుదయకర రాజకీయపార్టీలకు విజ్ఞప్తిచేస్తున్నాను

అరబ్ సైనిక బలం పెంపు

కైరో, నవంబరు 25

క్రిందటిజూన్‌లో ఇజ్రాయిల్‌తో యుద్ధం సందర్భంగా జరిగిన అపరోజాల యుద్ధంలో అరబ్‌లు 10 వేలమంది సైనికులు 1600 మంది సైనికాధికార్లు నష్టం కలిగింది.

గురువారంనాడు అరబ్ జాతీయ సభకు అధ్యక్షులు నాసర్ ఈ విషయాన్ని తెలియచేశారు

దీనితో పరోక్ష 5 వేలమంది పైచిలుకు అధికార్లు ఇజ్రాయిల్ చేతిలో యుద్ధఖైదీలుగా చిక్కిపోయారని అయన తెలియజేశారు 40 మంది సైలటు బిరుదు కలిగిన పైలట్లు చిక్కడంగాని జరిగిందని అయన అన్నారు.

యుద్ధంలో అరబ్‌లకు ఉన్న సైనిక బలంలో 80 శాతం నష్టపోవడం జరిగిందని అన్నదాన్ని భర్తీచేసుకుందనీ జూన్ యుద్ధం నుండియోలోగానే ఎక్కువ సైనిక శక్తిని పుంజుకోందని నాసర్ తెలియచేశారు.

శ్రీ మొహిత్ సేన్ ప్రసంగం

ఒక సవరణ

హైదరాబాద్, నవంబరు 27

27 వ తేదీ విశాలాంధ్ర రెండవ పుటలో శాంతియుత ఎదిగిన ద్వారా సోవియట్ సమాజ స్థాపన అనే శీర్షికతో ప్రచురించిన బిరుదు శ్రీ మొహిత్ సేన్ ప్రసంగంలో ఈక్రింది పేరా ఉండాలి అని ఈ విధంగా ఉంది.

"భారతదేశంలో సోషలిజానికి, శాంతియుత పరివర్తన అవకాశం ఉంది. అయితే ఏప్రభుత్వం పరివర్తన తప్ప మరొకటి అవడానికి వీల్లేకనే ఏ పిలాడ వైఖరిని కమ్యూనిస్టులు తీసుకోరు. భారతీయులందరికీ శాంతియుతపరివర్తన ఒకటే సాధ్యమైన ఏకైక మార్గంకాదు. అభివృద్ధివిరోధకశక్తులు ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని విధ్వంసం గావించి. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామిక సంస్థలనూతుడిచి పెడ్తారు. అలాంటిపరిస్థితి సమస్యకు ప్రజాపరమైన అభ్యాగమ్యమైన పరిష్కారం కమ్యూనిస్టులు. యితర ప్రజాతంత్ర వాదులూ, విప్లవ ఎరిపూర్వక శాంతియుత పంథాకు అన్యమైన దానిని తప్పనిసరిగా చేపట్టవలసి రావచ్చు. అందుకనే కమ్యూనిస్టులు మన దేశంలో శాంతియుత పరివర్తన సాధనకోసం కృషి చేస్తారే. ఎల్లప్పుడూ, శాంతియుత పంథాను ఖిన్నమైన పంథా అవసరం ఏర్పడవచ్చుననే దృష్టి కలిగివుంటారు."

పాఠకులు యీ భాగాన్ని కలిపి చదువుకొన గోరుతున్నాం. సం॥

శ్రీ నాయని నరసింహారావు మృతి

విజయవాడ, నవంబరు 27

శ్రీ పద్మనాభ (పింటింగ్‌వర్క్స్) స్థాపకులు, గౌరవ మి ఏక్సర్స్ భాగస్వామి అయిన శ్రీ నాయని నరసింహారావు నేటి సాయంత్రం 5 గంటల అనంతరం విజయవాడలోని హనుమాన్‌పేట్‌లో గల అయన నివాస గృహంలో స్వర్గస్థులైనారు.

ఆయన తన యన్పు 50 సంవత్సరాలు, ఆయనకు భార్య వున్నారు.

మద్రాసులో నిరుద్యోగకార్మికులకు ప్రభుత్వసహాయం

మద్రాసు, నవంబరు 27

నిరుద్యోగులైన వారికి సహాయ పౌకర్యాలు ఏర్పరచే నిమిత్తం త్వరలో ఒక కమిటీని ఏర్పరచనున్నట్లు తాను ప్రతిపాదించినట్లు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడు పత్రికలవారికి తెలిపారు. ఆ కమిటీలో తనతోపాటు కార్మిక సంఘాల నాయకులు కూడా సమ్యులుగా ఉంటారని, నిరుద్యోగులు సహాయ నిధికై ప్రభుత్వం కొంత ఇవ్వగలదనీ కొంతభాగం కార్మికులు భరించగలరని కార్మిక నాయకులు హామీ యిచ్చారనీ అయన తెలియచేశారు.

కోయంబత్తూరులోని టెక్స్‌టైల్ మిల్లులకు చెందిన 5 వేల మంది కార్మిక నాయకులకు, తాత్కాలికంగా నిరుద్యోగకార్మికులకు, సహాయ పౌకర్యాలు ఏర్పరచగలనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. పనిచాలయం ముందు నేటి ఉపవాసంవుంది ఇందు నిమిత్తమై నిరసన దీక్షను నిర్వహించ నిర్ణయించిన ఆ నాయకులు ముఖ్యమంత్రి హామీపై ఆ ప్రయత్నం నుండి విరమించుకున్నారు.

కేరళ పరిస్థితిపై ప్రభుత్వ సమీక్ష

పుస్తకరూపంలో ప్రకటన

తిరువనంతపురం, నవంబరు 25

ఐక్యసంఘటన మంత్రివర్గం ప్రజలకు చేసిన వాగ్దానాలను త్వరితంగా అమలు పెట్టలేక పోయిందని అందుకు గత సెప్టెంబరు 8 వ తేదీ వరకు ఉన్న అసాధారణ పరిస్థితులే కారణమని ఒక చిన్న పుస్తకరూపంలో కేరళ ప్రభుత్వం ప్రచురించింది. రాష్ట్రపరిపాలనక

విశాలాంధ్ర

సైప్రస్‌పై దురాక్రమణ ప్రమాదం?

మధ్యధరా సముద్రంలో అతి కీలక స్థానంలో ఉన్న సైప్రస్‌పై టర్కీ దాడికి సన్నద్ధ కావటంతో ఆ ప్రాంతంలో యుద్ధ జ్వాలలు రగిలే ప్రమాదం ఏర్పడ్డది

ఎన్నో ఏండ్లు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి, సైప్రస్ స్వాతంత్ర్యం సంపాదించింది. సైప్రస్ అధ్యక్షులు మకారియోస్. ఏ సైనిక కూటమిలోనూ చేరక అలీన విధానాన్ని అనుసరిస్తున్నాడు

విడిచేక సైప్రస్‌కు బ్రిటన్ స్వాతంత్ర్యం ఇచ్చినప్పటికీ, ఆ దేశంలోని టర్కీ, గ్రీస్ ప్రజలమధ్య ద్వేషాగ్నిజ్వాలలను రగిల్చి పోయింది. ఇప్పటికీ బ్రిటిష్ సైన్యాలు కొన్ని సైప్రస్ భూభాగం పైననే వున్నాయి.

సైప్రస్‌రెండుగా ప్రస్తుతం విభజించబడివుంది అధికసంఖ్యాకులైన గ్రీక్ ప్రజలు నివసించేది ఒకభాగం, అల్ప సంఖ్యాకులైన టర్కిష్ ప్రజలు నివసించేది మరొక భాగం

ఈ రెండు విభాగాలకు మధ్యఏవో కలహాలను, ఘర్షణలను పుష్టించి, వాటిని అవకాశంగా తీసుకుని, ఇప్పుడు సైప్రస్‌పై పెద్ద ఎత్తున దాడికి టర్కీ సన్నాహాలు చేసింది టర్కీ దాడిచేస్తే, గ్రీస్‌కూడా రంగంలోకి దిగే ప్రమాదమున్నది.

గ్రీస్, టర్కీలు రెండూ నాటో సైనిక కూటమి సభ్య రాజ్యాలు. బ్రిటన్, ఇప్పటికీ, సైప్రస్‌లో తన సైనిక బలగాలను విడువకున్న సామ్రాజ్యవాద రాజ్యం ఈ మూడు రాజ్యాలు తమ సైనిక బలగాలను సైప్రస్‌లో ప్రతిష్ఠించి ఉండటమే ఈ ఘర్షణల కన్నిటికీ మూలం సైప్రస్ ప్రాదేశిక సమగ్రతకు సర్వంసహాధికారానికి ఇదే నిజమైన ప్రమాదం.

సైప్రస్‌లోని అన్ని విదేశ సైన్యాలు వెనక్కి తగ్గాలనే ఉథాంట్ విజ్ఞప్తి సైప్రస్ సమస్య పరిష్కారానికి తొలి చర్య. ఈ విజ్ఞప్తిని అన్ని రాజ్యాలు అంగీకరించాయి. కాని బ్రిటన్ టర్కీలు మాత్రం తమ బాధ్యతలను అమలు జరపకుండా తమ సైన్యాల ఉపసంహరణ విషయంలో ఇదమిద్ధమని చెప్పక దాటవేస్తున్నాయి

ఉథాంట్ విజ్ఞప్తిని సైప్రస్ పూరిగా బలపరిచింది ఆ ప్రతిపాదనను అమలుజరపటంపైననే సైప్రస్‌లో సుస్థిరత ఏర్పడగలదు

ఉథాంట్ ఇలా కృషి చేస్తుండగా మరొకవైపున అమెరికా తన మిత్రరాజ్యాలైన గ్రీస్, టర్కీ ప్రభుత్వాధినేతల వద్దకు ప్రత్యేక దూతను పంపి, ఆ రెండు సైనిక రాజ్యాలమధ్య ఏదో రాజీకి యత్నిస్తున్నది. తన ఆధ్వర్యాన గల సైనిక కూటమి సభ్యరాజ్యాలలో అంతఃకలహాలను సర్దుబాటు చేయాలనే తాపత్రయమే తప్ప, సైప్రస్ స్వాతంత్ర్య రక్షణకు తోడ్పడే ఉద్దేశంతోమాత్రం కాదు.

మాయట్‌లో ఇజ్రాయిల్ దురాక్రమణ ఫలితంగా ఏర్పడిన యుద్ధ పరిస్థితి ఇంకా కొనసాగుతూనే ఉన్నది ఇంతలో టర్కీ, మధ్యధరాలో మరొకరంగంలో యుద్ధజ్వాలలను ప్రజ్వరిల్లజేయాలని యత్నిస్తున్నది

ఈ రెండు సందర్భాలలో అమెరికన్ బ్రిటిష్ సామ్రాజ్యవాదుల పరోక్ష మద్దతే ఉద్దీక్తతకు కారణభూతం.

వీలైనప్రతి ట యుద్ధ జ్వాలలను రెచ్చగొట్టటం, తటస్థ రాజ్యాల స్వాతంత్ర్యాన్ని హరించటం సామ్రాజ్యవాదుల పన్నాగం.

ఐరాసను, భద్రతామండలిని, ఐరాస కార్యదర్శి శాంతికృషిని సామ్రాజ్యవాదులు భగ్నంచేస్తున్నారు

కాగా, సైప్రస్ ప్రజలు దీర్ఘకాలం. బ్రిటిష్ సామ్రాజ్యవాదులతో పోరాడి సంపాదించుకున్న స్వాతంత్ర్యాన్ని, అన్ని రకాల దురాక్రమణ దాడులను తటుకొని సంరక్షించుకుంటారనడంలో సందేహంలేదు సైప్రస్ ప్రజల స్వాతంత్ర్య వాంఛకు సోవియట్ తదితర సోషలిస్టు, తటస్థ రాజ్యాల అండదండలన్నీ ఉంటాయి.

తూర్పు గోదావరి జిల్లా బస్ పర్మిట్ల వ్యవహారం

తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ నాయకులు ప్రయోగించే ఎరలలో రకరకాల పర్మిట్లు, లైసెన్సులు. కాంట్రాక్టులు మున్నగునవి ఉన్న విషయం బహిరంగ రహస్యం అనేక జిల్లాల్లో కాంగ్రెస్ ముఠా రాజకీయాలు కూడా ఈ పర్మిట్ల, లైసెన్సుల పంపకాలను బట్టే మారిపోతుంటాయి

తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాలను వేరుచేసే గోదావరిపాయల మీద ఆలమూరు, సిద్ధాంతం వంతెనలు నిర్మితమై, ప్రారంభోత్సవాలు కూడా జరిగి ఆరునెలలైంది. కాని ఇంతవరకు ఈవంతెనల మీద బస్ రవాణాకు పర్మిట్లు ఇవ్వలేదు. ఇందువలన ప్రయాణీకులకు తీరని అసౌకర్యం ఏర్పడుతూంది. ఉభయ గోదావరిజిల్లాల మధ్య బస్ రవాణాకు పెద్ద అవరోధంగా ఉంది.

బస్ పర్మిట్ల వ్యాపారాన్ని చేతబట్టుకున్న కొంతమంది గుత్త యజమానుల ముఠా తగాదాలు, అధికార పక్షంలో ముఠా తగాదాలు ఈ వంతెనలపై బస్‌రవాణా పర్మిట్ల మంజూరులో జాప్యానికి కారణమని తెలుస్తూంది.

తూర్పుగోదావరి జిల్లాలో కూడా బస్ రవాణాను జాతీయం చేయకుండా ఇంతవరకు జాప్యంచేయడమే తప్పిదంకాగా. అంతవరకు ప్రైవేటు బస్ పర్మిట్లు యివ్వడంలో ముఠా స్వార్థ ప్రయోజనాలకు ఈవిధంగా తావివ్వడం క్షంతవ్యం కాదు.

ఈ వంతెనలపై బస్ రవాణాకు ప్రభుత్వం ఇప్పుడైనా తక్షణం సౌకర్యం కల్గిస్తుందా?

బ్రిటిష్ మానస పుత్రులు!

గుత్తపత్రికల వితండవాదనల ఖండన

బ్రహ్మదేవుని మానసపుత్రుడు నారదుడంటారు. ఆ పురాణ కథనం ఎంతవరకు నిజమో మనకు తెలియదు.

కతాబ్దం పైగా మన మాతృభూమి వలన బానిసత్వ మనుభవించిన పరిణామంగా రూపొందిన బ్రిటిష్ మానస పుత్రులను కొందరిని మాత్రం, స్వాతంత్ర్య సముపార్జనా నంతరంకూడా నిత్యం చూస్తుంటాము.

"రిమ్మాకసీ, రాజ్యాంగం, ప్రజల హక్కులు అనే పూతపదాలు అల్లరి మూకలను రెచ్చగొట్టేందుకు బాగా వినియోగ పడతవన్ను. కాని ఈ దేశంలో చాలామంది ప్రజలకు రాజకీయాన్నేత్తలకు ఆ మాటల నిజమైన అర్థం తెలియదు."

హర్యానాలో శాసనసభను రద్దుచేసి, రాష్ట్రపతి పాలనను ఏర్పరచినందుకు కీర్తించుకూ మద్రాసు మెయిల్ పత్రిక నవంబరు 22వ తేదీన వ్రాసిన సంపాదకీయంలోనివి పై మాటలు. "అలాంటి ఖరీదైన విలాసం"భారత దేశానికి తగదట! "రిమ్మాకసీని సరకానికి వదలేసి" నేర్పు నిజాయితీగల ప్రభుత్వాన్ని ఎంచుకుందామని ఆ సంపాదకుడు కంఠశోషం పడి పిలిచాడు.

మద్రాసు మెయిల్ పత్రిక

ఆంగ్లో-ఇండియన్ పత్రికగా జన్మించిన మెయిల్ సంపాదకులకి శైశవాన్నరో వంటబట్టిన బ్రిటిష్ గుడుపుల ఉపదేశం ప్రకోపించి వుంటుంది. భారతదేశానికి స్వాతంత్రం వచ్చిరోజు. అలా ప్రజలకు రిమ్మాకసీ అనలే నరికవడు అంటూ సిద్ధాంతీకరించిన బ్రిటిష్ యజమానుల మాటలనే చిలుక పలుకులవలె బ్రిటిష్ మానసపుత్రుడు వల్లించాడు.

పశ్చిమ బెంగాల్లో ఐక్యసంఘటన మంత్రివర్గాన్ని రద్దుచేసి కాంగ్రెసుపార్టీ తాబేదారుగా వుండే ఘోష్ మంత్రివర్గాన్ని ఏర్పరచిన గవర్నరు చర్యను సమర్థించుతూ ఆ తేదీన మెయిల్ పత్రిక మరో సంపాదకీయాన్ని వ్రాసింది.

ఓటు హక్కుకే ప్రజలు అనర్హులట

క్రిందటి రోజునే హర్యానాలో కొందరు శాసన సభ్యుల పార్టీ ఏర్పాయింపులను గురించి. అమ్ముడుపోవడాన్ని గురించి తీవ్రమైన ఏవగింపును ప్రకటించిన మెయిల్ సంపాదకులకి మరునాటికే ఆ ఏవగింపు మాయమయింది, ఎన్నికల వాగానాలకు విపరీతంగా పైటు ఏర్పాయించిన సీని ఘోష్‌కు ముఖ్యమంత్రి పదవి కట్టబెట్టడమే ఆ మేరావికి అమృతప్రాయంగా తోచింది

"భారతదేశంలో సమోజనులందరికీ ఓటుహక్కు యివ్వడం డెమొక్రసీని అవమాన పరచడమే"నని ఆ బ్రిటిష్ మానసపుత్రుడు సిద్ధాంతీకరించాడు. కాదు! చిన్ననాటి గుడుపులపాదనే మనకర్పణ చేశాడు.

హిందూ పత్రిక

కావుదేనువు బరాబరాలను మనుభూయ మానంగా ధరించి, శంఖ తీర్థంతో వంగనామాలతో ప్రజలను మభ్యపరచే గుత్తపత్రిక "హిందూ" బ్రిటిష్ మానస పుత్రుల వంతాటతో గొంతు కలిపింది.

కార్మికులకు బోనస్ నిరాకరించి, ముప్పది రోజులు మూతపడి, మద్రాసు ముఖ్యమంత్రి రాజీ కుదిర్చినందున దాపురించి కన్నులొట్టపోయి ఐదుబదిన అనంతరం ప్రదర్శనంపాకీయంలోనే కార్మిక సంఘాలపై అక్కసు వెళ్లగక్కింది. "మూడు రోజుల్లో మూడు రాష్ట్రాల మంత్రివర్గాలు అంతరించినందుకు" ఎవరూ విచారించరని చెబుతూ ఉన్న సంపాదకీయంలో తన పరమానందాన్ని ప్రకటించుకుంది.

శాసన సభ్యుల పార్టీ ఏర్పాయింపులను అవహేళన చేస్తూ హర్యానా శాసన సభ రద్దును సమర్థించింది. అ నోటితోనే పశ్చిమ బెంగాల్లో పార్టీ ఏర్పాయించిన 17 మందిని మెచ్చుకుంది. కాంగ్రెసుపార్టీ పద్దతులో పి. సి. ఘోష్‌కు వత్తం గట్టిన గవర్నర్ ధర్మవీరేను కీర్తించింది.

మంత్రుల శాసనసభను మాత్ర రద్దుచేసి, రాష్ట్రపతి పాలన ఏర్పరచాలనీ, స్వల్పకాలం తరువాత మధ్యంతర ఎన్నికలు జరపాలనీ. ఇతే అప్పటికి పార్టీ ఏర్పాయింపులకు ఎదురుగాల్చాలన్న కాంగ్రెసు దాగోతం యింకా సమసిపోలేదు కేంద్ర ప్రభుత్వ పన్నాగం స్పష్టమయ్యాక, తిరిగి కాంగ్రెసు అధ్యక్షస్థానంలో తన కంఠహారాన్ని తొడిమేయడమే మౌంట్‌బాటన్ ఎంగ నామాలయ్యాక ఎలాంటిఅభ్యంతరం వుండకపోవచ్చు.

డిమ్మాకసీని గురించి నిత్యం మంచేసే బ్రిటిష్ మానసపుత్రుల నిజసంకల్పం అలా వుండటంలో ఆశ్చర్యంలేదు

ఆంధ్రజ్యోతి ఘనత

'తతంకంపె పుడుపు అతంట మల్లర' చందంగా బ్రిటిష్ మానస పుత్రుల కోవలో అగ్రగణ్యపత్రిక ఆంధ్రజ్యోతి పత్రిక జయ పదంగా నిరూపించుకుంది.

హర్యానాలో కేంద్రపాలనను సమర్థించుతూ 22వ తేదీనే సంపాదకీయం వ్రాసింది. కేంద్ర ప్రభుత్వాధినేతల దురాలోచనలు ముందుగానే తెలుసునో, లేక వారికి సలహా యివ్వగల ద్రష్టనని నిరూపించుకునేందుకో అదేరోజున పశ్చిమ బెంగాల్ మంత్రివర్గాన్ని కూడ రద్దు చేయమని కోరుతూ మరో సంపాదకీయం వ్రాసింది.

తమ జోస్యం ఎంతక్కగా నిజమైందో తమ తడాకా చూడమని 23 తేదీన పశ్చిమ బెంగాల్లో గవర్నరు నియమించిన ఫీరాయింపుగాళ్ళ పి. సి. ఘోష్ మంత్రివర్గాన్ని సమర్థించుతూ ఆంధ్రజ్యోతి మరో సంపాదకీయం వ్రాసింది.

నిజమాడితే నిష్ఠూరమట

ఐతే గుమ్మడికాయల దొంగ లెవరంటే భుజాలు తడుముకున్న చందంగా జ్యోతి సంపాదక రచయిత వ్యవహరించాడు. కమ్యూనిస్టులు వారు ఎక్కువగా గవర్నరు పర్యటన "ఐక్య సంఘటన ప్రభుత్వపు భూనీగా వర్ణించవచ్చు, భారత ప్రజాస్వామ్యవ్యవస్థకు విద్రోహంగా, వెన్నుపోటుగా చిత్రించవచ్చు" అని వాపోయాడు. 'ఎన్నికైన ప్రభుత్వాన్ని రద్దుచేయడం నంతోషకరం కాని మాట నిజమేనట!

అయితే అజయ్ ముఖర్జీ మంత్రి "వెంటనే బలా బలాల పరీక్షకు నిరాకరించిందో"ట. డిసెంబరు 18 వ తేదీన అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించినప్పటికీ తమ ఓటమిని సహించలేకపోయిన, రక్తపాతం తప్పదని బెదిరించిందట.

అబద్ధాపోషణలు

ఈ పరోషణలో రెండు నల్ల అబద్ధాలు ఇమిడి వున్నాయి అసెంబ్లీ సమావేశంలో బలాబలాలు తేల్చుకునేందుకు అజయ్ ముఖర్జీ నిరాకరించలేదు. గవర్నర్ కోరినట్లుగా నవంబరు 23వ దీనగాక డిశంబరు 18వ తేదీన శాసనసభా సమావేశాన్ని జరుపుతా నన్నాడు. ఎన్నికైన ముఖ్యమంత్రి సలహా ప్రకారం జరగాలా? లేక గవర్నరు నిరంకుశంగా వ్యవహరించవచ్చా? అన్న సమస్యను సుప్రీంకోర్టు న్యాయాధిపతుల తీర్పుకు వదలవలసి దిగా రాష్ట్రపతిని కోరాడు.

ప్రజాస్వామ్య సూత్రాలను గురించి, రాజ్యాంగ నిబంధనలను గురించి నిత్యం స్తోత్రపాఠాలు వల్లించే ఆంధ్రజ్యోతికి. అజయ్ ముఖర్జీ లేవదీసిన చిక్కు సమస్యలకు సమాధానం చెప్పగల దమ్ములేక అందు చేత శాసనసభా సమావేశం ఎదురున్న విషయంలో వున్న 20 రోజుల తేడాను గోరంతను కొండంతలు చేసి 'వెంటనే బలా బలాల ఎరీక్షకు నిరాకరించినట్లుగా' చిత్రించింది.

శాసనసభా సమావేశాన్ని ఏ తేదీన జరపాలన్న సమస్యపై ఎన్నికైన ప్రభుత్వాన్ని గవర్నరు రద్దు చేయడాన్ని సహేతుకంగా సమర్థించడం సరియైన పనా? ఆ పనిచేసిన ఒక్కరిని వంతు పై పరచ లేదు. కనీసం అధ్యక్షప్రభుత్వం రాజ్యాంగ నిబంధనల ప్రకారం నడవకపోలేదనే విషయంపై కూడా సంతృప్తి కలిగించలేదు. తాను అవగాహన చేసుకున్న ఆ రాజ్యాంగ నిబంధనలు యేమి టో. లేదా అలాంటి పరిస్థితిలో గవర్నరు నివేదిక ఎలా రాశారో గ్రహించేటట్లుగా ఆ నివేదిక పూర్తిగా లేదు శాసనసభ్యులలో కొందరిపోయే దోరణి ఏర్పరచింది. రాష్ట్ర రాజకీయ పరిణామం అవమర్యాదకరమైనదని ఆ నివేదిక చెబుతున్నది. రాజ్యాంగ నిబంధనలకు సంబంధించినంతవరకు యిది చెల్లదాలు అంగీకారం కాదు. చెల్లదాలు అంగీకారపై ఆధారపడిన నిర్ణయంతో కేంద్రప్రభుత్వం రాజ్యాంగంపై నిరంకుశవాదికారా దౌర్జన్యం సాగించడానికి రాష్ట్రపతిని తన సాధనంగా తమరు చెసుకున్నది.

పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని రద్దుచేస్తూ గవర్నరు తీసుకున్న నిర్ణయానికి ఏవిధంగానూ చెల్లదాపై రాజ్యాంగ సమర్థత కనిపించలేదు. డిసెంబరు 18 వ శాసనసభను సమావేశపరుస్తారని ఐక్యసంఘటన ప్రభుత్వం ప్రకటించింది. అప్పుడు శాసనసభలో బలాబలాలు నిరూపితమై ఉండేవి. శాసనసభను మొత్తంగా తోసివేసినట్లే విధంగా వ్యవహరించడానికి గవర్నరుకు 164 ఆర్టికల్ క్రింద అధికారం ఉన్నదని చెప్పే భాష్యం రాష్ట్ర శాసనసభ లన్నింటిని గవర్నర్లకు అనుబంధ సంస్థలుగా చేస్తుంది.

రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం సాగడంలేదని తాను సంతృప్తి చెందానని రాష్ట్రపతి సత్రమంగా చెప్పుకోవడానికి మూడు కారణాలు మాత్రమే ఉంటాయి.

1. శాంతి, భద్రతల నిర్వహణను అపాధ్యం చేస్తున్న ఆంతర్గత ప్రకాంతోభన తీవ్రత (2) శత్రువుతో (3) శాసనసభలో మెజారిటీలేని ప్రభుత్వం రాజీనామా చేయడానికి తిరస్కరించడం. హర్యానా గవర్నరు బదిల్లవాదిహారత్లోగాను. లేదా పశ్చిమబెంగాల్ దర్యాప్తు అనుమానాలనను చెప్పడానికి పార్లమెంటులో ప్రధాన్ చేసిన ప్రసంగంలోగాని పై పరిస్థితులలో యేవైనా నెలకొనిఉన్నవా? శాసనసభలో ఓటమి పొంది రాజీనామా చేయడానికి నిరాకరించిన పక్షంలో మాత్రమే. పరిపాలన సాగించడం దుష్కరంగా ఉన్నదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆరోపించవలసివున్నది. కాని అలా జరగలేదు. ప్రతిపక్షం నుంచి అనర్హత వాదులు త్రిప్కుకోవడానికి శ్రీ రాయ్ వీరేంద్ర సింగ్ చేసిన ప్రయత్నాలు, దర్యవీర ఉత్తర్వులు తల వొంచడానికి శ్రీ అజయ్ ముఖర్జీ నిరాకరించడం రాజ్యాంగ విరుద్ధ తర్కాలు సమన్యపైనా యే ఒక్కరిని వంతు పై పరచ లేదు. కనీసం అధ్యక్షప్రభుత్వం రాజ్యాంగ నిబంధనల ప్రకారం నడవకపోలేదనే విషయంపై కూడా సంతృప్తి కలిగించలేదు. తాను అవగాహన చేసుకున్న ఆ రాజ్యాంగ నిబంధనలు యేమి టో. లేదా అలాంటి పరిస్థితిలో గవర్నరు నివేదిక ఎలా రాశారో గ్రహించేటట్లుగా ఆ నివేదిక పూర్తిగా లేదు శాసనసభ్యులలో కొందరిపోయే దోరణి ఏర్పరచింది. రాష్ట్ర రాజకీయ వాతావరణం అవమర్యాదకరమైనదని ఆ నివేదిక చెబుతున్నది. రాజ్యాంగ నిబంధనలకు సంబంధించినంతవరకు యిది చెల్లదాలు అంగీకారం కాదు. చెల్లదాలు అంగీకారపై ఆధారపడిన నిర్ణయంతో కేంద్రప్రభుత్వం రాజ్యాంగంపై నిరంకుశవాదికారా దౌర్జన్యం సాగించడానికి రాష్ట్రపతిని తన సాధనంగా తమరు చెసుకున్నది.

పశ్చిమబెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని రద్దుచేస్తూ గవర్నరు తీసుకున్న నిర్ణయానికి ఏవిధంగానూ చెల్లదాపై రాజ్యాంగ సమర్థత కనిపించలేదు. డిసెంబరు 18 వ శాసనసభను సమావేశపరుస్తారని ఐక్యసంఘటన ప్రభుత్వం ప్రకటించింది. అప్పుడు శాసనసభలో బలాబలాలు నిరూపితమై ఉండేవి. శాసనసభను మొత్తంగా తోసివేసినట్లే విధంగా వ్యవహరించడానికి గవర్నరుకు 164 ఆర్టికల్ క్రింద అధికారం ఉన్నదని చెప్పే భాష్యం రాష్ట్ర శాసనసభల

రేడియో

బుధవారం నవంబరు 29
శక 1889 ● మార్గశిర 8

విజయవాడ

357.1 మీ. 840 కిలోహెర్జ్

ఉదయం 6.00 వందేమాతరం. సుప్రభాతం, ప్రసారవిశేషాలు; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి 6.50 వార్తా సోషి; 7.00 తె. వా. 7.15 ఎమ్. సీతారామానుకూచారి - గాత్రం; 7.45 సుగంధసంగీత్; 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వి ఎస్. రామలింగం - సితార్; 9.00 ప్రసార సమాప్తి.

11.05: ఉన్నత పాఠశాలలకు హై. రిలే; 12.05 సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 హై. రిలే; 1.30 అం. వా: 1.40 హిం. వా: 1.50 తె. వా: 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 హై. రిలే; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా: 6.15 వాద్య బృందం; 6.25 ప్రకటింపబడినవి; 6.30 వంటవిధులు; 7.00 తె. వా: 7.15 వరివిజయ పొగాకు ఎగుమతి. 7.30 ఆరోగ్యవర్తకమైన ఆహారాలు - ఆచారాలు (1). ప్రసంగం: 7.40 ఈనెల పాటు 7.45 లలిత సంగీతం - వి. లక్ష్మి; 8.00 హై. రిలే; 8.30 చిత్రగీతంగిడే ఏల్మ్ సంగీతం; 8.50 ఈ రోజు హ్యామ్లెట్‌లో. 9.00 అం. వా: 9.15 ధిల్లినుండి రిలే 9.30 జాతీయ కార్యక్రమం. 9.45 అమృత వర్షిణి; 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసార సమాప్తి.

హైదరాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోహెర్జ్)

ఉదయం: 6.00 వందేమాతరం-మంగళ ధ్వని - కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 అం. వా: 6.45 సూక్తిముక్తావళి 6.50 వార్తా సోషి; 7.00 తె. వా. 7.15 ఎమ్. సీతారామానుకూచారి - గాత్రం; 7.45 సుగంధసంగీత్; 8.00 అం. వా: 8.15 హిం. వా: 8.30 వి ఎస్. రామలింగం - సితార్; 9.00 ప్రసార సమాప్తి.

11.45 ఉన్నత పాఠశాలకు - సాంఘిక శాస్త్ర పాఠము 10 వ తరగతికి భారత జాతీయ కాంగ్రెస్ - ప్రసంగం: 12.05 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమం; 1.30 అం. వా: 1.40 హిందీ; 1.50 తె. వా: 2.00 వాతావరణ సూచన - చిత్రసీమ; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 లలిత సంగీతం; 5.50 ఎద్దులబండి; 6.00 అం. వా: 6.05 ప్రాం. వా. 6.15 ప్రాం.వా - ఉర్దూ (హైదరాబాద్ - కడపటి మాత్రమే) 6.25 ముఖ్య ప్రకటనలు; 6.30 వ్యావసాయిక విచారణలు; 7.00 తె. వా. 7.15 వెలుగుబాటు; 7.30 భారత దర్శనం; 7.35 చిత్రసీమ; 7.45 కాలక్షేపం మన కర్తవ్యం; 7.55 పాట సంగీతం; 8.00 పుల్‌స్టాప్ - నాటిక; 8.30 గానమధుర; 8.50 ఈరోజు వార్తామెంటల్. 9.00 అం. వా: 9.15 ఢిల్లీనుండి రిలే; 9.30 జాతీయ కార్యక్రమం; 9.45 మంచాల జన్మస్థలం పై చిత్రం; 10.30 అం. వా 10.35 జాతీయ గీతం - ప్రసార సమాప్తి.

కడప

333.3 మీ. (900 కిలోహెర్జ్)

సాయం 5.30 నుండి రాత్రి 11.40 వరకు
శనివారములు మాత్రం

విశాఖపట్నం

322.8 మీ. (930 కిలోహెర్జ్)

సాయం 5.30 నుండి రాత్రి 10.40 వరకు

హైదరాబాద్ - (బి)

283 మీ. (1060 కిలోహెర్జ్)

మధ్యాహ్నం: 2.00 చిత్రపట్టీ; 2.10 తె. వా: 2.20 సుగంధసంగీత్; 2.30 ఉన్నత పాఠశాలలకు ఇంగ్లీషు. 2.50 సుగంధసంగీత్. 3.00 ప్రసార సమాప్తి.

రాత్రి 8.00 ఉన్నత కార్యక్రమం; 8.15 మరాటి శ్రోతలకు, 8.30 వి ఎస్. రామలింగం సితార్. 9.00 ఉర్దూ. 9.15 తె. వా: 9.30 ఇయ్యాలా కార్యక్రమం; 10.00 జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలోహెర్జ్)

ఉదయం: 6.20 వందేమాతరం, మంగళ ధ్వని; 6.30 నెట్ పర్యవేక్షణ; 6.40 అం. వా: 6.40 సంగీతాభ్యాసం: 7.00 తె. వా: 7.15 సంగీత బృందం. 7.40 పాటలు: 8.00 అం. వా: 8.15 ప్రాం. వా.

మధ్యాహ్నం. 11.40 ప్రాంతీయ రేడియో గోష్; 1.00 అంగ్లములు; 1.30 అం. వా 1.40 హిం. వా 1.50 తె. వా: 2.0 ప్రసార సమాప్తి.

(211.3 మీ (1420 కిలోహెర్జ్)
సాయం 5.30 నుండి 6.05 వరకు)
60.98 మీటర్ల పై గూడా)

సాయంత్రము 5.30 అంగ్లం: 6.00 అం. వా: 6.05 ప్రాంతీయ రెడియోగోష్, 6.30 ఇది ఆత్మహత్య కాదు - నాటిక: 7.00 తె. వా: 3.15 వ గీత సంగీతం: 7.30 చిత్ర గానం: 8.00 అంజలి: 7.15 ఎమ్. భవాని. గాత్రం: 8.45 వీణా సంగీతం: 8.50 ఈరోజు వార్తామెంటల్: 9.00 అం. వా 9.15 ఢిల్లీనుండి రిలే. 9.30 జాతీయ కార్యక్రమం: 10.30 అం. వా: 10.35 జన గణ మన - ప్రసారసమాప్తి.

కల్యాణదుర్గం తాలూకాలో కూలిదండు యాత్ర

గ్రామ గ్రామాన వ్యవసాయ కార్మికుల అపూర్వ స్వాగతం

బెస్తరపల్లి, నవంబరు 25

అనంతపురంజిల్లా కల్యాణదుర్గం తాలూకా బెస్తరపల్లి ప్రాంత వ్యవసాయ కార్మికులు దళంగా బయలుదేరి యిటీవల 10 గ్రామాలలో కూలిదండు ప్రచారం చేశారు. ప్రతి గ్రామం లోను వ్యవసాయ కార్మికులు కూలిదండువల్ల అపరిమితమైన ఉత్సాహం ప్రదర్శించి, సుమారు 100 మంది కూలిదండులో పాల్గొనడానికి సంసిద్ధత తెలియజేశారు.

ఇటీవల అనంతపురంజిల్లా కల్యాణదుర్గం తాలూకా బెస్తరపల్లి ప్రాంతీయ కూలిదండు 10 గ్రామాలలో క్షేత్రయాత్ర జరిపినది. ఈ యాత్ర 15 మందితో ప్రారంభమయి 150 మందితో ముగిసింది. ఇది కార్మికుల కోర్కెలకోసమేకాక, కార్మిక-కర్షక తదితర గ్రామీణప్రజలందరూ పాల్గొని ఒకగొప్ప ప్రజావెల్లువగా ఉప్పొంగి గ్రామగ్రామాన క్షేత్రయాత్ర జరిపింది. అనంతపురంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. హనుమంతప్ప తన ప్రత్యక్షానుభవములను తెలియజేస్తున్నారు.

బెస్తరపల్లి, జంబుగుపల్లి కార్యకర్తలు ఏ కార్యక్రమం తీసుకొన్నా ఎక్కువ సంతోషంగా ఉండే సాంప్రదాయం ఒకటుంది. యీరోజుల్లో ఇటీవల కాలాపురోగతులు జరుపడంలో జిల్లాలో మంచిపేరు సంపాదించాయి. నాలుగు నిరాలాంధ్ర దండాలు కోటా తీసుకొన్న తరువాత 23 తేదీలు తెప్పించుకున్నాయి. 5 గురు హైదరాబాదు కూలిదండులో పాల్గొనాలని కోటా తీసుకోవడం జరిగింది.

కాని నేడు సుమారు 100 మంది రెండు జట్టులలో బయలు దేరడానికి సంసిద్ధులగుచున్నారు.

కూలిదండు జయప్రదానికి జిల్లా కమిటీ కార్యక్రమం మిచ్చిన వెంటనే కార్యకర్తలకు ముమ్మరంగా పనులున్నా, పార్టీ ఆ దేశాన్ని అనుసరించడానికి సిద్ధపడ్డాయి. జిల్లా వ్యవసాయ కార్మికసంఘ సహాయ కార్యదర్శి శ్రీ ఆర్. హనుమంతప్ప తాలూకా నాయకులు శ్రీ యల్. లింగన్న, శాఖ కార్యదర్శి శ్రీ వి. చెన్నరాయుడు, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీ వై. గోవిందన్న, శ్రీ బి. హనన్, శ్రీ పి. కరియన్న సంబాయితీ మెంబరు శ్రీ బి. పి. వంజీప్పలు, నాయకత్వాన క్షేత్రయాత్ర ప్రారంభమయినది.

ఎర్రజండాలు చేబూని తప్పెట్లు, ఉరుములు వాయించుచుండగా కొమ్ము విజయ కంఠం ఢంగా జై, జై నినాదాలతో దళం కదిలింది.

హెచ్చరాబాదు కూలిదండులో పాల్గొడానికి ఉత్సాహం

వ్యవసాయ కార్మికసంఘం వర్తిలారి రైతు సంఘానికి జై, కిరాయి జులుం నీచులకు ఎందరి గ్రామగ్రామాన చాకిరాన్యాయ దిపోలు పెట్టాలి హెచ్చరాబాదుకు కదలండి అనే నినాదాలు మిన్నుముట్టగా ప్రవాహంలాగా కదిలింది కూలిదండు యాత్ర

ఈ కూలిదండు కెంచంపల్లి సమీపంలోనే ఆ గ్రామ కార్యకర్తలు తప్పెట్లతో ఎదురుగా దండును ఆహ్వానించారు. గ్రామ ప్రజలతోపాటు గ్రామంలో ఊరేగింపు జరిపి అప్పటికే యేర్పాటు చేసుకుని వచ్చిన సభా వేదికపైనున్న చేరుకొన్నది. ఆ సభలో సంస్థ శ్రీ ఆర్. హనుమంతప్ప, శ్రీ యల్. లింగన్న, శ్రీ పి. పి. చెన్నరాయుడు ఉపన్యసించారు. సాయంకాలం ప్రకటించిన ప్రకారం హెచ్చరాబాద్ కూలిదండు రావడానికి 15 మంది పేర్లు యిచ్చారు. ఇందులో 60 సంవత్సరముల ముసలివాడు కూడా వున్నాడు దళమునకు దక్కనీ ఎటిటిందు యిచ్చారు

అక్కడినుండి ఆ గ్రామ ప్రజలతోపాటు కూలిదండు దిరి కలిగులిమి మీదుగా అప్పుచిపాళ్యం చేరుకుంది. ఆ గ్రామంలో వున్నది 10 ఇండ్లు మాత్రమే. ఎంతో ఆప్యాయతతో ఎదురొచ్చి దండును ఆహ్వానించారు. నాయకులు మాట ప్రాముఖ్యతను వివరించిన తరువాత హెచ్చరాబాద్ కూలిదండు ముగుసు పేర్లిచ్చారు.

ఆ మూడు గ్రామాల ప్రజలతో పాటు వాళ్ళం ఏర్పరుకొంది దళం. ఆగ్రామ ప్రజలతో చేరేటప్పటికి 100 మంది తో ఊరేగింపు కదిలి. అప్పటికే ఏర్పాటు చేసిన సమావేశ స్థలానికి చేరుకుంది. నాయకుల ఉపన్యాసాల తరువాత హైదరాబాద్ యాత్రకు 10 మంది పేర్లిచ్చారు దళానికి తెలిటి ఎటిటిందు యిచ్చారు.

మహిళల ఉత్సాహం

ఆ గ్రామ ప్రజలతోపాటు దళం జంబుగుంపల చేరేటప్పటికి 150 మందితో ఊరేగింపు కదిలి గ్రామమంతా చుట్టి సభాస్థలికి చేరుకొంది. యథవిధి కార్యక్రమాలు హడావుడిగా ముగిసాయి. జిలుకు తెచ్చినారు. బహిరంగసభ ప్రారంభమయింది. గ్రామ పెద్దలు, పెద్ద పెద్ద రైతులు, వ్యవసాయ కార్మికులు, అనేకమంది ఉపన్యాసాలు బహిరంగసభకు హాజరయ్యారు. నాయకులు రెండు గంటలపాటు ఉపన్యాసాలిచ్చారు. గ్రామ ప్రజల్లో ఉత్సాహం పెరిగిపోయినది హైదరాబాద్ యాత్రకు, స్త్రీలతో పాటు 15 మంది పేర్లిచ్చారు. తరాలు హనుమప్ప అనే వ్యవసాయ కార్మికుడు తన పేరు నమోదుచేసేవరకు ఊరుకోలేదు. తమకు రేటిటి ఎటిటిందు యిచ్చారు

అపూర్వ అభిమానాలు

యాత్రాదళం కిష్టాపురం గ్రామం చేరినది. అందులో ఉన్నవారంతా ఉప్పరవాండ్లే. ఈ గ్రామం రాజకీయంగా మనకు అనుకూలమైనదికాదు. ఈ దండు గ్రామంలో ప్రవేశించగానే గ్రామంలోని ఆబాలగోపాలం. స్త్రీ పురుషులందరు దళాన్ని చుట్టుముట్టారు. దళానికి కాఫీ మజ్జిగ ఇచ్చారు. ఎంతో ఆప్యాయతతో ఆదరణతో ఆహ్వానించారు. గతంలో మనకు దక్కని వ్యక్తి రేమిటి కూడా ఎంతో ఆదరణ కనబరచారు 70 సంవత్సరాల తిప్పయ్య అనే వృద్ధుడు "అయ్యా! మేమింతవరకు ఏమీ మీ తిన్నాం. ఇప్పుడు నోరు కడుక్కున్నాం. మరు చేసేవి. చేసి చూపించేవి. మహాదయాలను కరిగించాయి ఏమి చేసినా మరే చేయా"లని తన ఆవేదనను. విశ్వాన్ని వ్యక్తపరచారు.

తమ గ్రామప్రజలున్న ఇబ్బందులను నాయకులకు వివరించి వచ్చే సారి అభ్యర్థిస్తామని తమ గ్రామములుండి ఒక రిద్దరు హైదరాబాద్ కూలిదండులో వస్తారని ఉత్సాహం ద్విలేక వాగ్దానం చేశారు

దారిపొడుగునా గ్రామగ్రామాన కూలిదండుకు స్వాగతాలు యివడం. తేనీటి విందులు పారెంగిమండ్లు యిచ్చి ఎంతో ఆప్యాయతతో దళాన్ని సాగనంపారు. హైదరాబాద్‌కు తమ పేర్లను నమోదు చేయించుకున్నారు ఇప్పటికి 85 మంది పేర్లు యిచ్చారు బెస్తరపల్లి ప్రాంతం నుండి ఒక బస్సు. బెస్తరపల్లి ప్రాంతం నుండి ఒక బస్సు బయలుదేరడానికి సంసిద్ధులగుచున్నారు. అందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. ఈ ప్రాంతంలో కరువే లేకపోతే యింకెంత మంది బయలుదేరేవారో.

రేమిడిచర్ల సహకార పరపతి సంఘం డబ్బు ఏమైనట్లు?

పెనుకొండ, నవంబరు 24

గుంటూరుజిల్లా పెనుకొండ తాలూకా యీరాయి బ్లాకులోని రేమిడిచర్ల సహకార పరపతి సంఘ అధ్యక్షుడు ముతరాసుకుంటున్న రామయ్య ఆయన నవంబరు 7 న రైతుల పేరలోను నిమిత్తం రు. 22,192.00 లకు పెనుకొండబ్యాంకులో చెక్కుమార్చుకుని 7 వ తేదీ రాత్రి తన యింట్లో ఆ డబ్బును పెట్టినట్లు, ఆ రాత్రి ఆయన యిల్లు తగులబడిపోయిన సందర్భంగా నష్టపడ్డ డబ్బు, బ్యాంకు బ్రాంచి దగ్ధమైపోయినట్లు రేమిడిచర్ల మునసబులు రిపోర్టు యిచ్చినారు.

పోలీసులు వెంటనే ఆ సహకార పరపతి సంఘ అధ్యక్షుని కష్టడీకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. యీ సంఘపై జరుగుతున్న తాత్కాలికంగా ఉద్యోగంలోంచి తొలగించారు

ఉపాధ్యాయులకు పునశ్చరణ శిక్షణ తరగతులు

కాకినాడ నవంబర్ 19

తూర్పు గోదావరి జిల్లా రాయవరం మండల సమితి ప్రాథమిక పాఠశాల వెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు ది 6.11.67 నుండి 9.11.67 వరకు పునశ్చరణ శిక్షణ తరగతులు నిర్వహించారని సమితి అధ్యక్షుడు శ్రీ పడాల రామారెడ్డి శిక్షణ తరగతులు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. వి. సత్యనారాయణమూర్తి పాఠంబోధనా శాస్త్రంలో ప్రాముఖ్యమైన ఈ శిక్షణ తరగతులు ఈ నెల 9 వ తేదీతో విజయవంతముగా ముగిసినవి.

పౌదిలి, దర్శి, కనిగిరి తాలూకాల్లో కరువు

నెల్లూరు జిల్లా రైతుసంఘ నాయకుడు శ్రీ పాశిరెడ్డి ప్రకటన

పౌదిలి నవంబరు 25

నెల్లూరుజిల్లా పౌదిలి దర్శి, కనిగిరి తాలూకాల్లో క్షామ పరిస్థితులనుగురించి జిల్లా రైతుసంఘనాయకుడు శ్రీ పాశిరెడ్డి వివరిస్తూ ఈ తాలూకాలను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నారు.

గతసంవత్సరం దసరా దీపావళి ఎండుగలగాటి కిన్నట ఎక్కువ వర్షాలుపడినవి. కాని ఈ సంవత్సరం చిత్త, స్వాతికార్తెలు రానూవచ్చాయి. పోనూయి. పత్తి పంటలు ఎచ్చకబీళ్ళపుకోలే నీళ్ళ. ఎద్దుగడ్డి కొనుక్కుపోవుకేసాలం. కాని మింటమీది చినుకు ఎంటేయనుకలేదు పశువులకు గ్రాసంలేదు కాలం కదకద లాడుతుంది కారణం: వర్షాభావంవల్ల చిత్తజల్లులుకూడా లేక మెట్టప్రదేశం సజ కోర. జొన్న కంది పెసర. ఆముదాలు వేయకనగ అన్ని పూర్తిగాదెబ్బతిన్నవి చెరువులక్రింద ఎద్దూరా పరినాటలేదు. గనెనెలో 15 రోజులు నీళ్ళు పారిపిచేసిన చెచ్చాయి. యిరాపని నాయుడ్డామా వద్దా అనే అలోచన పీడించింది. చివరకు కౌలుకు తీసుకున్న వారు నాట్లు నాటకపోతే వర్షం పడితే భూమి కలవాడు పడు సంవత్సరం భూమి కౌలు కివ్వరనే భావనే ఎంతో కష్టపెట్టినాడాడు నాలు ఎండిపోయి నష్టపడ్డారు. ఇటీవల పైనబొన్న వేశారు. ఇక పరిబాల గ్రామాలలో చేయనేలేదు. చేసినచోట్ల కూడావర్షములేనందున త్రయోజనంకూ గొన్నగత్తి యింతే.

1965 లో వర్షాభావం, 1966 అతివృష్టి ఈనాడు 1965 లో వచ్చిన కరువును తలతలపన్నే ఘోర క్షామపరిస్థితులు పాత గడ్డి ఎకుపులనులేక ఈ సంవత్సరం గడ్డిలేదు అందువల్ల పశువులను అమ్ముకుంటున్నారు ఎద్దుల నిన్న మనుషుల సంగతి ఎలావున్నా పశువుల సంగతేమిటంటున్నారు. పౌదిలిలో ఎకువుల కొనలేని స్థితి ఎలాగుందని అడుగగా నేను కాసే పశువులలో మేత లేనందువలన సగం పశువులను అమ్ముకున్నాడు. నా ఆదాయంకూడా తగ్గిపోయిందని బాధతో చెప్పాడు. యిది నెలరోజుల నాటి విషయం. దారిన్న పశువులకేత ఎకువుల కొనలేని పశువులను కాయుట మానివేయుచున్నాడు. ఒక మిత్రుడు తన భార్య అబ్బినసుం చేయించుకోటానికి తనకున్న బంగారు ఎడ్లను అమ్మాలనుకున్నాడు అది "రూ" 70, 80 లకు దర చేస్తుంది. కాని "రూ" 40 లకిస్తానన్నా కొనేవాడులేడు. ఈ నాడు పశువులగతి యిది.

ప్రజలకు పనులులేవు పండల సంఖ్యలో వలసపోతున్నారు. పెద్దరికల్ల మందికి సంధ్యాల, విజయవాడ బిలాయిలకు మూడు వందలమంది వలసపోయారు. మునగపాడు కైగ్రిస్తదగ్గరలోనుండి 140 మంది వలసపోయారు. తాడివారిపల్లెనుండి 40 కుటుంబాలవారు లేచిపోయారు. త్వరలోనే ఇంకా అనేక కుటుంబాలవారు పోతారు.

రాయవరంనుండి 60 మంది దాకా సంధ్యాలవైపు కోరంకు వెళ్ళినారు. ఇది మానాడు పౌదిలితాలూకాలో వున్న దుర్భర పరిస్థితులు. తాలూకాలో ఎకువులను పేరలేక చేయుటానికి పనులలేక అధికధరలతో కొనలేక, తినటానికి తిండిలేక దినపత్రులలో కి తండ్రుపుత్రి పుట్టి పెరిగినగర్లను వదలలేక హృదయభారముతో వలసలు పోతున్నారు ఈ దుర్భర స్థితులనుగురించి తహశీల్దారు గారికి పెంచినెల 40 గ్రామాల నుండి 4 వేలసంతకాలతో ప్రజలు, ప్రజాప్రతినిధులు కరువు ప్రమాదాన్ని గురించి విజ్ఞప్తి చేశారు. తరువాత కందుకూరు ఆర్.డి.ఓ కృష్ణకి తెస్తాం వారుతాముత్పుక పై అని కొనులకు వాగ్దానమిస్తున్నారు.

నిర్బంధ వసూళ్ళు

పెద్దేంబరు నెలాఖరులో జిల్లా కలెక్టరు పౌదిలివచ్చారు. రొన్నువసూళ్ళు సరిగాచేస్తున్నారా లేదా? అని విచారించుట వారి కార్యక్రమంలో ప్రధానం. ఈనెల 15వ తేదీ ఒక్కరోజులోనే కనిగిరి పౌదిలి, దర్శి తాలూకాల్లో కరువు పరిస్థితులను గురించి ఎరిలించడానికి కార్యక్రమం పెట్టుకున్నారు. 15 తేదీ ఉదయం 7 గంటకు నెల్లూరులో బయలుదేరి 90 మైళ్ళ దూరంలోనున్న కనిగిరి, పౌదిలి, దర్శిలోనే దర్శితాలూకాలో కరువు పరిస్థితిని పరిశీలించి సాయంత్రమువుదర్శితాలూకా కాళ్ళూరునమితి ఆఫీసు ఇన్‌స్పెక్షన్ జరపడం ఈకార్యక్రమం పౌదిలెకలెక్టరు వచ్చినపుడు ఆర్జీలతోకలుసుకుందామని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ తరచాలు వేగం కాని రొన్నువసూళ్ళు మాత్రం వుధి ఎక్కువైంది. స్పెషల్ స్టాండ్‌సుమూడా గ్రామాలకు తరిమారు 1952 నం కరువు కాలంలో అమెరికా పుచ్చిపోయిన జొన్నలు యిచ్చినప్పటి జీవనవృత్తి రుణాల అసమర్థ దయాదాక్షిణ్యం లేకుండా పైసాకూడా లేనివ్యవసాయ కూలీల దగ్గర వసూలు చేస్తున్నారు. ఎందుకో హడావుడి 14 వ తేదీ రోడ్డు మెంబరు వెళ్లారు వస్తారట. ఎక్కువ వసూలు చేసి రిపోర్టు ప్రాముఖ్యతనిస్తారు. నెల్లూరు నుండి తాళీయులు. పెద్దిగ్రాంలు ఇక 15వ తేదీ కలెక్టరుగారి పర్యటనం. 19, 20, 21. తేదీలను మారింది. పోనీ ఆరోజైనా కలెక్టరుగారిని చూచి సమస్యలు చెప్పవచ్చు అనుకున్నాం. కాని కలెక్టరుగారి 19, 20, 21 తేదీలలో కార్యక్రమాలు కూడ వచ్చినవి. రొన్నువసూళ్ళు సాగుతునే యున్నది ఇదంతా చూస్తుంటే ఒక సామెత జ్ఞాపకానికి వస్తుంది. రోమ్ నగరం తగలబడుతుంటే నీరో చక్రవర్తి ఫిడేలు వాయించుచున్నారట ఎందుకు రోమ్ మండుతున్నట్లు? కలెక్టరు కరువు ప్రాంతాలకు వేసుకున్న కార్యక్రమాలు యేమున వస్తుయిస్తుంటే రొన్నువసూళ్ళు యిప్పటికిక యెందుకు కొనగాగు కున్నట్లు? గత సంవత్సరపు ప్రభుత్వ వ్యవసాయ కూలీల ప్రమాద ముంది.

1965 కంటె 1966 లో కరువెక్కువయినా 1965 నంలో రేషన్ లోన్సు సంజాయి చేసి 1966 లో ఆ కొద్ది పనాయం కూడ లేకుండా దాటవేసింది, ఈ సంవత్సరం ప్రభుత్వ రొక్కంలో పైసా శూన్యం. కరువును గుర్తిస్తే పనులు చేయాలి ఇప్పటికి పచ్చి భయంకర కరువు అనుకొస్తే గుర్తించాలి. అందువల్లనే పై అధికారులు యిటీవలకు ఈ ప్రాంతాలకు రాకుండా మొఖం చాటుచేసుకుంటున్నారు. 1950 కరువు కాలంలో కలెక్టరు రోడ్డుమెంబర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తం కలసి పర్యించి సమస్యను పరిష్కారానికి పూనుకున్నారు. కాని ఈనాడు ప్రభుత్వం కూడ లేదు ప్రజాప్రతినిధులు అంతేలేదు అవెంట్లి. పార్లమెంటు సభ్యులు పరిస్థితులు మరీ అధ్వాన్నం కాకముందే ప్రభుత్వం కట్టుతెరచి కరువునివారణకు ఈ క్రింది తర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాము.

పౌదిలి తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణ రెమిషన్ యివ్వాలి.

అన్ని రకాలలోన్సు వసూళ్ళు వాయిదా వేయాలి. 1952 కరువుకాలంలో వ్యవసాయ కార్మికులకు యిచ్చిన జీవన వృత్తి రుణాలు అరియిన్సు రద్దుచేయాలి. తక్షణం కరువు నివారణకు ప్రైవర్ ఇరిగేషను, రోడ్డు నిర్మాణం వగైరా పనులు ప్రారంభించాలి. నాగార్జునసాగర్ కుడికాల్వ రెండవ దశను వెంటనే మంజూరుచేసి యీ తాలూకాలో కాలవలు త్రవ్వడం ప్రారంభించాలి. ప్రతి పంచాయితీకి ఒక బోరుతవ్వి పనులు చేయాలి ఎకువులను మెత్త ఉచితముగా సప్లయి చేయాలి గంజి కేంద్రాలు ఏర్పాటు చేయాలి పరిగిగా రైతులను తక్కువధరకు కూలీలకు జీవనవృత్తి మనాలు యివ్వాలి ఇంజర్లను వ్యవసాయ కూలీలకు పేద రైతులకు పట్టాలకిస్తుటకు వాడుచేయాలి. మోటరావులను లోతుచేయుటకు సబ్సిడీగా ఇవ్వాలి.



ఇన్కమ్ అధ్యక్షతన కావలిలో జరిగిన అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవాల సందర్భంలో ఆంధ్ర యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రారు కె. వి. గోపాలస్వామి వసంగిస్తున్న దృశ్యం. కూర్చున్నవారిలో కావలి ఇన్కమ్‌శాఖ అధ్యక్షులు శ్రీ ఎ. శంకరశాస్త్రి. ఇన్కమ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు శ్రీ కాటగడ్డ గంగయ్య ఉన్నారు.

ఏలూరు శాఖ నిర్ణయం

ఏలూరు మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ బ్రాంచి సమావేశం ఈ నెల 23 వ తేదీన శ్రీ వి. రామమూర్తి అధ్యక్షతన సమావేశమై ఈ నెల 23, 29, 30 తేదీలలో ఇన్కంటాక్సు అనుమతి ఎదురుచూడకుండా జరపాలని తీర్మానించారు తమ న్యాయమైన కోర్కెలను ప్రభుత్వంగా ప్రభుత్వానికి పన్నించినా సత్వరచర్యలు తీసుకోవడానికి వీలుగా సమ్మెను విజయవంతం చేయవలసిందిగా విమర్శించారు. నిరాహార దీక్షలో పాల్గొనుటకు శ్రీయుతులు. వి. రామమూర్తి, వి. కృష్ణమూర్తి, వి. గంగారావు, కె. సూర్యకాంతం, ఎ. రామారావు, డి.సుబ్బారావు నిర్ణయించారు

ఉపాధ్యాయులకు పునశ్చరణ శిక్షణ తరగతులు

కాకినాడ నవంబర్ 19

తూర్పు గోదావరి జిల్లా రాయవరం మండల సమితి ప్రాథమిక పాఠశాల వెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు ది 6.11.67 నుండి 9.11.67 వరకు పునశ్చరణ శిక్షణ తరగతులు నిర్వహించారని సమితి అధ్యక్షుడు శ్రీ పడాల రామారెడ్డి శిక్షణ తరగతులు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. వి. సత్యనారాయణమూర్తి పాఠంబోధనా శాస్త్రంలో ప్రాముఖ్యమైన ఈ శిక్షణ తరగతులు ఈ నెల 9 వ తేదీతో విజయవంతముగా ముగిసినవి.

ప్రపంచపుంగతిని ప్రభావితం చేసిన మహాఘటన

అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవ సందర్భంగా కావలి సభలో పలువురి జేజేలు

కావలి నవంబరు 24

సోవియట్ అక్టోబరు విప్లవం ప్రపంచ పురోగతిని ప్రభావితం చేసిన ఒక మహాఘటన" అని ఈ నెల 12 న కావలిలో జరిగిన అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవ సభలో ప్రసంగిస్తూ పలువురు కొనియాడారు.

కావలి పట్టణ ఇన్కమ్ అధ్యక్షతన సోవియట్ అక్టోబరు సోషలిస్టు మహా విప్లవ 50 వ వార్షికోత్సవ అభినందన సభ డాక్టరు వి. శంకరశాస్త్రి అధ్యక్షతన శ్రీ వెంకటేశ్వర సినిమా హాలులో ఈనెల 12 వ తేదీ ఉదయము జరిగింది సభ సమక్షంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు పాల్గొనడం ఆత్యేక విశేషము

సభలో కావలి పట్టణ ఇన్కమ్ కార్యదర్శి శ్రీ వి. పి. నరసింహారావు సభ ప్రయోజనము వివరించి వక్తలను వేదిక పైకి ఆహ్వానించి పరిచయం చేశారు. తర్వాత కుమారి యం. జయమ్మ ప్రార్థనా గీతంతో సభ ప్రారంభించబడినది. అధ్యక్షులు తమ తొలివలుకుల్లో యిలా అన్నారు. "అక్టోబరు విప్లవం ప్రపంచ పురోగతిని ప్రభావితం చేసిన ఒక మహాఘటన. మన స్వాతంత్ర్యోద్యమానికి, స్వాతంత్ర్యానంతరం మనదేశ అర్థికాభివృద్ధికి సోవియట్ యూనియను చేసిన విస్తృత సహాయము మరువరానిది మన స్వతంత్ర దినోత్సవ ఇరవైయవ వార్షికోత్సవాన్ని సోవియట్ యూనియనులో మనంగా జరుపుకుంటున్నాము. మన ప్రధాని ఇందిరాగాంధి అక్టోబరు విప్లవ స్వర్ణోత్సవాలకు మాస్కో వెళ్ళి రావడం, మనరెండు దేశాల గాఢ స్నేహానికి తార్కాణం."

ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఆంధ్రప్రదేశ్ ఇన్కమ్ అధ్యక్షులు శ్రీ డి. యస్. రెడ్డిగుండి మాట్లాడుతూ సోవియట్ వైస్‌కాన్సల్ శ్రీ రోమాష్కిన్ నుండి గుంటూరుజిల్లా ఇన్కమ్ కార్యదర్శి శ్రీ కె. శ్రీనివాసరావుకుండి వచ్చిన సందేశాలను చాణీ ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. సుందరరావు చదివి వినిపించారు. అనంతరం నెల్లూరుజిల్లా ఇన్కమ్ సహాయ కార్యదర్శి శ్రీ సుబ్బయ్య ఒంగోలు జిల్లా ఇన్కమ్ కార్యదర్శి శ్రీ కె. వి. నరసింహారావు తమ తత్తేజ భరిత సందేశాలు పంపారు.

అనంతరం జవహర్ భారతి విద్యార్థులు? గత సంవత్సరపు ప్రభుత్వ వ్యవసాయ కూలీ ప్రమాద ముంది.

1965 కంటె 1966 లో కరువెక్కువయినా 1965 నంలో రేషన్ లోన్సు సంజాయి చేసి 1966 లో ఆ కొద్ది సహాయం కూడ లేకుండా దాటవేసింది, ఈ సంవత్సరం ప్రభుత్వ రొక్కంలో పైసా శూన్యం. కరువును గుర్తిస్తే పనులు చేయాలి ఇప్పటికి కనచ్చి భయంకర కరువుమాత్రే గుర్తించాలి. అందువల్లనే పై అధికారులు యిటీవలకు ఈ ప్రాంతాలకు రాకుండా మొఖం చాటుచేసుకుంటున్నారు. 1950 కరువు కాలంలో కలెక్టరు రోడ్డుమెంబర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తం కలసి పర్యించి సమస్యను పరిష్కారానికి పూనుకున్నారు. కాని ఈనాడు ప్రభుత్వం కూడ లేదు ప్రజాప్రతినిధులు అంతేలేదు అవెంట్లి. పార్లమెంటు సభ్యులు పరిస్థితులు మరీ అధ్వాన్నం కాకముందే ప్రభుత్వం కట్టుతెరచి కరువునివారణకు ఈ క్రింది తర్యలు తీసుకొనవలసినదిగా కోరుచున్నాము.

పౌదిలి తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రకటించి తక్షణ రెమిషన్ యివ్వాలి.

అన్ని రకాలలోన్సు వసూళ్ళు వాయిదా వేయాలి. 1952 కరువుకాలంలో వ్యవసాయ కార్మికులకు యిచ్చిన జీవన వృత

పౌర హక్కులను హరిస్తున్న ఆంధ్ర ప్రభుత్వం

రాజధానిలో నిషేధాజ్ఞలు విధించడంపట్ల పలువురు నాయకుల ఖండన

హైదరాబాద్, నవంబరు 27

విష్కారణంగా, అన్యాయంగా నిషేధాజ్ఞలు విధించే స్థితికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దిగజారింది. భారతావనిలోని ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్ నగరంలో అతి తరచు పౌరహక్కులను హరిస్తున్నది అని ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖరరెడ్డి నేడొక ప్రకటనలో ఖండించారు.

నియంత దరలు. ఇన్ఫ్లుయెంజా, నీటివసతి ట్యూషన్ ఫీజుల హెచ్చింపుకు నిరసనగా అన్ని ప్రతిపక్ష పార్టీలు నిరసన సభలను ప్రారంభించాయి.

అయితే ప్రభుత్వ విధానాలపట్ల తమ నిరసనను, అసమ్మతిని వ్యక్తం చేసే ప్రజాస్వామిక హక్కునుకూడా ఆంధ్ర ప్రభుత్వం హరించి నిషేధాజ్ఞలు విధించిందని శ్రీ రాజశేఖర్ ఆ ప్రకటనలో విమర్శించాడు.

అఖిలపక్ష కమిటీ ఖండన

నగరంలో ప్రదర్శనలు, సభలపై నిషేధాజ్ఞలను విధించిన ప్రభుత్వ చర్యను అఖిలపక్ష కార్యాచరణ కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ విషయాన్ని తెలుపుతూ కమిటీ కన్వీనర్ శ్రీ కె. యల్. మహేంద్ర నేడొక పత్రికా ప్రకటన చేశారు.

తుదకు ప్రభుత్వ విధానాలకు నిరసన తెలిపే సభలను సైతం నిరోధించేందుకు ప్రభుత్వం నులువుగా నిషేధాజ్ఞలను ఉపయోగిస్తున్నది. నిరసనను వ్యక్తంచేసేందుకు ప్రజలకుగల ప్రజాస్వామిక హక్కునుకూడా ప్రభుత్వం లేకుండా చేస్తున్నది.

ప్రజలు తమ పౌర హక్కులను రక్షించుకోవడానికి పనికి లేనివనిస్థితులను ఏర్పరుచుకున్నది. ప్రభుత్వం విడిచిన నూతన ధోరణులకు తమ నిరసనను వ్యక్తం చేయకుండా ఈ నిషేధాజ్ఞా ప్రజలను నిరోధించకతప్పదు.

సమావేశమై నిరసనను వ్యక్తంచేసేందుకు గల హక్కును రక్షించుకొనేందుకు, పౌర హక్కులపై ఇటువంటి దాడిని అందరూ ఖండించాలని ప్రభుత్వంపైన తీవ్రతరమైన కార్యాచరణ కమిటీ ప్రజలకు విజ్ఞప్తి చేసింది.

ప్రతిపక్ష నాయకుల నిరసన; విద్యార్థులపై లాఠీచార్జికి ఖండన

నగరంలో ప్రజాఆందోళనను నిరోధించేందుకు నిషేధాజ్ఞలు విధించడంపట్ల తీవ్ర నిరసనను, ట్యూషన్ ఫీజుల హెచ్చింపుకు నిరసనగా ఆందోళనచేస్తున్న విద్యార్థులపై దారుణంగా లాఠీచార్జి జరుపడాన్ని అందిస్తూ ప్రతిపక్ష నాయకులు నేడొక ప్రకటన చేశారు.

శ్రీయుతులు ముక్తుం మొహిద్దీన్, కె. వి. కృష్ణారావు (కమ్యూ) బద్రినాథ్ విద్యార్థి (యస్. యస్. పి.) ముల్లా వలాబుద్దీన్ (ఇండిపి) యన్. ప్రసాదరావు (సూర్యుడు) తమ ప్రకటన చేశారు.

ప్రభుత్వ విధానాలపై ప్రజాభిప్రాయాన్ని వ్యక్తంచేయనీయకుండా నిరోధించేందుకు పౌర హక్కులపై దాడిచేయడం ఈ ప్రభుత్వానికి దినచర్యగామారిందని వారు నిశితంగా విమర్శించారు. ఈ అక్రమ చర్యలకు వ్యతిరేకంగాను, పౌర హక్కుల రక్షణకు ప్రజలు గొంతెత్తి చాటాలని వారు కోరారు.

నిషేధాజ్ఞల ఉత్తర్వును తక్షణం అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఇందులో విఫలమయితే ప్రభుత్వ తప్పుడు విధానాలను వ్యతిరేకంగాను, తమ హక్కుల రక్షణను, అభిప్రాయ వ్యక్తీకరణకు ప్రజలు ఉద్యమాలు నడుపవలసి వారు హెచ్చరించారు.

ప్రాంతీయ భాషల్లో విద్యాబోధన

కేంద్ర విద్యా స్టేట్ మంత్రి ప్రసంగం

దూద్లూర్ హర్యానా, నవంబరు 26

ఇంగ్లీషు స్థానే ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా చేయనంతవరకు ప్రజాస్వామ్యం, సోషలిజంలు దేశంలో నిలద్రొక్కుకొనలేవని కేంద్రవిద్యాస్టేట్ మంత్రి శ్రీ భగవత్‌ఝా ఆజాద్ నేడిక్కడ అన్నారు.

ఇక్కడ ఒక పదవుకు ప్రారంభోత్సవం చేస్తూ దేశంలో పెట్టుబడిదార్లకు, వాణిజ్య తరగతివారికి, మంత్రులకు, ఐ.ఎ.ఎస్ అధికారులకు, ఇతర అధికారులకు ఆంగ్ల భాష మాత్రమే చెలామణి అవుతున్న ఇంగ్లీషు భాష నూటికి 2 వంతుల మందికి మాత్రమే ఉపకరిస్తుంది.

రష్యన్, జర్మన్, జపానీస్ భాషలవలె ఈ భాష కూడా ఒక విదేశీ భాషగా దేశంలో ఉంటుంది కాబోదనా భాషగా మాత్రం ఉండకూడదు అని ఆయన తెలిపాడు. ఇంగ్లీషు భాషా ప్రాంతీయతపై ఏర్పడ్డ విద్యా విధానాన్ని అందిస్తూ ఆయన ప్రసంగించినదే వేలాదిమంది ప్రేక్షకులు హర్షధ్వానాలు చేశారు.

బ్రిటిష్‌వారు రాజ్యమేలే కాలంలో దేశంలో దాసిసత్వభావనను పెంపొందించే విద్యావిధానాన్ని రుద్దాడు.

దానిమూలంగా స్వదేశ సంస్కృతికి దూరమవటం జరిగింది అని ఆయన తెలిపాడు. ఇప్పటికికూడా భారతీయులచేగాక విదేశీయులచే స్కూలువరీక్షలు జరిపించుకుంటున్న సైనిక స్కూళ్ళను, వాటివిధానాలను ఆయన తీవ్రంగా విమర్శించాడు.

50 శాతం తగ్గింపు వాస్తవ విరుద్ధం

శ్రీ సుధాకరరెడ్డి ఖండన

హైదరాబాద్, నవంబరు 27

తెలంగాణా ప్రాంత ప్రభుత్వ హైస్కూళ్ళలో హెచ్చించిన ట్యూషన్ ఫీజును సగంతగ్గిస్తున్నామని చెప్పుకుంటూన్న ముఖ్యమంత్రి నిన్న చేసిన ప్రకటనను విమర్శిస్తూ ప్రదేశ్ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ యస్. సుధాకరరెడ్డి ఇలా ప్రకటిస్తున్నారు.

హెచ్చించిన ట్యూషన్ ఫీజును 50 శాతం తగ్గిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించి నప్పటికి వాస్తవంలో అ తగ్గింపు 25 శాతం కూడా లేదు. గ్రామీణ ప్రాంతాల్లో కనీసం 7 రెట్లు ఫీజు హెచ్చింపబడింది. ఉదాహరణకు 9. 10. 11 తరగతులలో చదువుతూ 30, 30, 25 గురు విద్యార్థులున్న ఒక హైస్కూల్‌లో విద్యార్థులనుండి రు 500 వసూలు చేసేవారు ఇప్పుడు ఆ స్కూలు అధికారులు ప్రభుత్వ ఉత్తర్వు వసువరిస్తే రు 3900 రు వసూలు చేస్తారు! ఇది 7 రెట్లు హెచ్చింపు కాదా? ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకారం 50 శాతం తగ్గింపు అమలులోకి వస్తే ఆ తగ్గింపు హెచ్చించిన దానిలో 15.20 శాతం వరకూ మాత్రమే అవుతుంది.

జిల్లా హైస్కూళ్ళలోను, నగరంలోని స్కూళ్ళలోను వసూలు చేస్తున్న ఫీజులో సేడా ఎంతో ముఖ్యమంత్రిని దర్యాప్తు జరుపవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ ఫీజుల హెచ్చింపుకు లక్షమందికి పైగా విద్యార్థులు గురి అవుతారు. రు. 40 లక్షలకు పైగా ఆదాయం చెల్లించవలసి వుంటుంది. 50 శాతం తగ్గింపు ప్రకటన ఈ రు. 40 లక్షల్లో రు. 20 లక్షలు తగ్గిందనది నేను ముఖ్యమంత్రిని సవాల్ చేస్తున్నాను.

తెలంగాణా పంచే మానికై నెల కొల్పబడిన తెలంగాణా ప్రాంతీయ కమిటీ ఈ విషయమై ఎందుకు నోరు మెదపడం లేదో ఆశ్చర్యకరం. ఫీజు హెచ్చింపును వ్యతిరేకిస్తున్నట్లు చెప్పదలుచుకున్న జిల్లా పరిషత్ చైర్మన్ ఎటువంటి ప్రకటన ఎందుకు చేయలేదో? తెలంగాణా విద్యావిషయకంగానూ, ఆర్థికంగానూ బాగా వెనుకబడివున్న కారణంగా ట్యూషన్ ఫీజు హెచ్చింపును పూర్తిగా ఉపసంహరించుకోవాలని కానీ నమ్యుడు ప్రత్యేకించి తెలంగాణా కానీ నమ్యుడు ప్రభుత్వంపై వత్తిడితేవాలని నేను కోరుతున్నాను.

తెలంగాణాలోను, రాష్ట్ర మంతటాను ఇప్పు ఎరిస్థితుల్దృష్ట్యా మొత్తం ప్రజా వ్యవస్థ ఆందోళనమాత్రపు పూనా ఫ్రాన్సుమీదనే ప్రజాస్వామ్యంకూడా పాంకవర్గానికిప్పుడు ఉపయోగకరంగాలేదు.

ఒక దానితర్వాత మరొక కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూలదోయాలనే కేంద్ర ప్రభుత్వ విస్తృత పథకంలో భాగమే హర్యానా, బెంగాల్లో అనుసరించిన దారుణ పర్వ. దేశంలో ఇప్పుడున్న వామపక్ష ప్రజాస్వామిక ఉద్యమ ప్రగతిని అరికట్టాలనే పథకంలో భాగం ఇది. దేశంలో యిప్పుడు విలయతాండవం చేస్తున్న ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని సృష్టికి కారకులయిన, కేంద్ర ప్రభుత్వ నాయకులు, యిప్పుడు అన్ని ప్రజాస్వామిక సూత్రాలను కాలరాయబూనికి పూనుకున్నారు. వీరి బుద్ధులు నవిచేయటంలేదు. విస్మయం లంగా వ్యవహరిస్తున్నారు.

కేవలం అలంకార ప్రాయంగావుండాల్సిన గవర్నర్లను రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే సాధనాలుగా మార్చారు.

పార్లమెంటు విషయంలో రాష్ట్రపతికి వుండే హక్కుల కంటే జాతీయపరిషత్ విషయంలో గవర్నర్లకు హెచ్చు అధికారాలతో వ్యవహరించడమని తాజా ఉదాహరణ యిస్తాను. బెంగాల్‌లో ధర్మవీర చేసినట్లు రాష్ట్రమంత్రి వర్గాలను బర్తరఫ్ చేసే అధికారంగవర్నర్లకు లేదని ప్రముఖ న్యాయవేత్తలు ఇప్పుడే స్పష్టం చేశారు.

గవర్నర్ల అధికారాలు ఏమిటో స్పష్టంగా తేల్చవలసి వచ్చేటట్లు, విధానాలన్ని సమీక్షించేందుకు ఎందుకు కేంద్రప్రభుత్వం నిర్వేదించలేదో యిప్పుడు స్పష్టమయ్యింది. ఏదీ బాగ్యాలూ, రాజకీయంగా దివాళాతీసిన అయిన కాంగ్రెస్ పాలకులకు దేశ ఉన్నత న్యాయస్థానం అంటే గౌరవమేలేదు మరి రాజ్యాంగ ప్రకారం, మంత్రిమండలి తమ్ముకొను తీర్పులిచ్చినకానవలసి మాత్రమే. కాని హర్యానా, బెంగాల్ గవర్నర్లు నిగ్రహం లేకుండా ఈ ప్రకారం రాజ్యాంగ సూత్రాన్ని ఎక్కడ నెత్తారు. ఇంకెగాంధి చానవ్‌ల అహంకారం వ్యవహరించారు. ఇది విరుద్ధ దర్శే గాదు. రాజ్యాంగాన్ని దాటడం కూడా.

రాజ్యాంగ విరుద్ధంగా కాదని ప్రకటించడం కాదనే దమ్ము వీరికెక్కడిది? తమ అధికారం క్రింద సైన్యం వుండటంతో, వారీ పని చేయగల్గారు. చేసిన నేరాలను తప్పించుకోనటానికి సైన్యాన్ని సాధనంగా వినియోగించుకున్నారు. సైన్యం రకపక్షే లేక పోతే ద్రోహి పి. పి. మోస్ మంత్రి వర్గం ఒక్క రోజయినా నిల్వ లేదని అందరికీ తెలుసు. ఇదే విధంగా ఇంకా కొంతకాలం కొనసాగితే, సైనిక నాయకులే, తమంతట తామే (రాజకీయవేత్తలకోసం గాక) తమకోసమే రంగ ప్రవేశం చేస్తానే ప్రమాదం కాంగ్రెస్ పాలకులకు లేకుండా పోయింది. అనేకదేశాలలో ఎటువంటి పరిస్థితుల మూలంగానే సైనిక పాలనకు మార్గం సుగమం అయ్యింది.

నవంబరు 22 వ తేదీన శాంతియుత నిరసన సభనను అనటానికి గవర్నర్ ధర్మవీర తొందరపాటుతో వ్యవహరించాడు. రాజ్యాంగ విరుద్ధంగా ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని రద్దుచేసిన మరుక్షణంలోనే 144 సెక్షన్ అమలు జరిపారు ప్రజలపై తుపాకి కాల్పులు జరిపి, అరెస్టులను పూనుకొనటంతో పాటు. ఐక్య సంఘటన మంత్రులపై దాడులు జరిపారు కొట్టారు. ఐక్య సంఘటనవారు బయటికి పోయిన వారు తిరిగి రాకుండా చేయాలని గవర్నర్ ప్రయత్నం చేశాడు. ప్రజా ప్రభుత్వాన్ని రద్దు చేసినాక జాతీయ సమావేశాన్ని నిలుపుదలాన్ను. ప్రజల్ని దండించేందుకు సైన్యాన్ని అప్పుడే సిద్ధంచేసి వుందాడు. ప్రజాస్వామ్య హంతకులు. ద్రోహులు ఇంతకంటే మరో విధంగా ఎలా ప్రవర్తిస్తారు గనుక?

గత 9 మాసాలనుండి మంత్రివర్గాన్ని కూలదోయటానికి కాంగ్రెస్ నాయకులు విరామం లేకుండా యత్నాలు చేస్తూనే వున్నారు. కార్మికులు, పేదరైతులు గ్రామీణులు పరిస్థితులన్నీ మెరుగుపర్చ ప్రయత్నం పడటమనే నేరమే కాంగ్రెస్ నాయకుల ఆగ్రహానికి కారణం. రంగూన్‌లోనున్న ఎ. పి. మోస్ కాంగ్రెస్ నాయకుల తాత్పర్యతకు ముఖ్యమంత్రి అయ్యాడు గుత్త పెట్టుబడిదార్ల పెత్తనం క్రిందకు యిప్పుడు బెంగాల్ ఈడ్చబడింది.

ఇక యిప్పుడు ఏమి చేయాలనే ప్రశ్న ప్రజాస్వామ్య రక్షణకు ఇష్టపడేవారికెవరికి కంటే యిప్పుడు ప్రజలు ఐక్యంగా వ్యవహరించడమే ఈ ప్రశ్నకు సూటయిన జవాబు.

ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ పాలకులు కత్తి కట్టారు. అంతేకాదు పెత్తనాన్ని దుష్టమే ప్రారంభించారు. ప్రజానీకం ఈ దాడిని సర్వశక్తితో ప్రతిఘటించాలి. అత్యంత ఎక్కువ సంఖ్యలో ప్రజా సమీకృతం కావాలి అంతేగాదు. ఐక్య కార్యాచరణకు పూనుకోవాలి.

మూడున్న శీర్ష పోరాటాలను, వామపక్ష ప్రజాతంత్ర శక్తులు తమ సర్వశక్తుల్ని కూడా తీసుకొని ఐక్యంగా ముందుకుపోవాలి. తుదిపర్యవసానం ప్రజలదే. అందులో సందేహం లేదు.

ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

(1 వ పేజీ తరువాయి)

తింటకపోవటం విదారకరమని ఆయన అన్నారు.

జాతీయపక్షంలో ఏరాజకీయ పార్టీకైనా మెజారిటీ ఉన్నదా? లేదా అనే అంశాన్ని శేల్పవలసింది జాతీయపక్ష అని, మంత్రులు జాతీయ పక్షకోసం మరెవరికీదమ్ముడు కారనిఅన్నారు.

బలాబలాలను జాతీయపక్షంలో పరీక్షించడం జరుగలేదు జాతీయపక్షంలో విశ్వాసం చేశారు. అని శ్రీ భూపేష్‌గుప్తా పేర్కొన్నారు.

జాతీయపక్షం సమావేశ పర్చవలసిందిగా ముఖ్యమంత్రికి అడిగారిస్తూటానికి కారణాలు కలవంటూ బెంగాల్ గవర్నర్ చేసిన వాదనను శ్రీ భూపేష్ నవాల్ చేశారు.

జాతీయ పక్షను ఎప్పుడు సమావేశ పరచాలనేది నిర్ణయించవలసింది ముఖ్యమంత్రేనని ఆయన స్పష్టం చేశారు.

ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఐక్యసంఘటన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన కుట్రలో భాగమే బెంగాల్ గవర్నర్ తర్క అని శ్రీ భూపేష్ గుప్తా స్పష్టపరిచారు.

కేంద్ర హోంమంత్రి శ్రీ చావన్ ప్రసంగిస్తూండగా, కమ్యూనిస్టు, ఎస్. ఎస్. పి. లు సభ్యులు అడుగుడుగునా అడ్డు తగిలారు.

ఎంతాబ్ ముఖ్యమంత్రి జాతీయపక్షలో తనకు మెజారిటి లేదని తెల్పుకొన్న తక్షణమే, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారని. ఎంతాబ్ ముఖ్యమంత్రి శ్రీగ్యూంగ్ సింగ్ దర్శ హ్యాజీయమైనదని శ్రీ చావన్ అన్నారు.

తంజావూరులో 24 గురు కమ్యూనిస్టుల అరెస్టు

తంజావూరు నవంబరు 27

వర్షను బెంగాల్ ఐక్యసంఘటన మంత్రి వర్గాన్ని కేంద్ర ప్రభుత్వం ద్రోహబుద్ధితో రద్దుచేసినందుకు నిరసనగా ఇక్కడి ప్రభుత్వ కార్యాలయం ముందు కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పికెటింగ్ జరిపారు.

24 గురు కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు.

నెల్లూరు ఎన్. కె. ఎం. బస్సు కార్మికుల విజయం

నెల్లూరు, నవంబరు 27

నెల్లూరు పట్టణంలోని యన్. కె. యం. బస్సు సర్వీసులో పనిచేసే కార్మికుల వేతనాల పెంచకంకోసం, బోనస్, యూనిఫారాలు కొరకు, శ్రీ యస్. వి. సుబ్బారెడ్డి అను కండక్టరును పనినుండి తొలగించినందుకు నిరసనగాను డిపెండు 1 నుండి సమ్మె చేస్తామని తెలియజేస్తూ నవంబరు 11 వ తేదీనమెంటుకు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది.

దానిపై నవంబరు 20 వ తేదీన బస్సు కార్మికసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. రామకోటయ్యకు, బస్సు సర్వీసు యజమాని శ్రీ తంగవేలు మొదలియార్‌కు మధ్య ఒడంబడిక కుదిరింది.

శ్రీ యస్. వి. సుబ్బారెడ్డి (తొలగించబడిన కండక్టరు)ని పెంటు డ్యూటీకి తీసుకోడానికి, కండక్టర్ల జీతం రు 65/- నుండి రు. 85/-కు పెంచడానికి, డ్రైవర్లకు కండక్టర్లకు బేటా రెండున్నరకు పెంచడానికి, కార్మికులందరికి 1966 సంవత్సరం బోనస్సు నెలలోగా యివ్వడానికి యూనిఫారాలు ఇవ్వడానికి క్లీనర్లను షేక్‌హ్యాండ్‌కు యిచ్చు రు యిచ్చే రు 45/-ను రు 75/- కు పెంచడానికి. మేనేజ్‌మెంటు అంగీకరించింది. సమ్మె నోటీసు ఉపసంహరించుకోబడింది. కార్మికుల పనుకంలో ఒప్పందంపై యూనియన్ కార్యదర్శి శ్రీరామకోటయ్య, ప్రొ ప్రయి టరు శ్రీ తంగవేలు మొదలియారు సంతకాలు చేశారు.

పాట్నాలో దోపిడీ

అడ్డగించిన 8 మందికి కత్తిపోట్లు

పాట్నా, నవంబరు 26

సాయుధులైన దోపిడీ గాండ్రు కొంత మందిని ఎరికించి, వారితుపాకులుంచి, కత్తి పోటులకు గురిఅయిన 8 మంది వ్యక్తులు ఈ రోజు హాస్పిటల్‌లో చేర్చబడ్డారు. ఈ ఎనిమిది మందిలో యిద్దరు స్త్రీలు.

పాట్నా నగరం మధ్యభాగంలో ఒక న్యాయవాది యింటిని దోచుకొని ప్రక్కన వున్న మరో ధనవంతుడైన కాంట్రాక్టర్ యింట్లోకి పోతూవుండగా వీరు అడ్డుకున్నారు. పరిణామంగా దుండగులు కాల్పులు జరిపి తప్పించుకొని వెళ్ళిపోయారు.

ఇంతవరకూ యెవరినీ అరెస్టు చేయలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సర్వ శక్తులతో ప్రతిఘటించండి

— న్యూఏజ్ నవంబరు 26 సంపాదకీయం

ఎలాగయితేనేం రెండు కాంగ్రెసేతర రాష్ట్ర ప్రభుత్వాలను కాంగ్రెస్ నియంతలు తమ పొడబెట్టుకున్నారు. ఒకే రోజులో ఇందిరాగాంధి చానవ్‌ముతా హర్యానా జనతా సభను రద్దుచేసింది. బెంగాల్ ఐక్యసంఘటన ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసింది. 8 కాంగ్రెసేతర ప్రభుత్వాలలో రెండుకాంగ్రెస్ నాయకులు తాహా పీఠికి బలిఅయ్యాయి. భారత దేశ పార్లమెంటు ప్రజాస్వామ్యాన్ని కాంగ్రెస్ నాయకులు అంధకారమయంగా చేస్తారనటానికి ఈ ఘటనల తర్వాత ఎటువంటి సందేహం అక్కరలేదు. యిప్పుడున్న అంతంతమాత్రపు పూనా ఫ్రాన్సుమీదనే ప్రజాస్వామ్యంకూడా పాంకవర్గానికిప్పుడు ఉపయోగకరంగాలేదు.

ఒక దానితర్వాత మరొక కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూలదోయాలనే కేంద్ర ప్రభుత్వ విస్తృత పథకంలో భాగమే హర్యానా, బెంగాల్లో అనుసరించిన దారుణ పర్వ. దేశంలో ఇప్పుడున్న వామపక్ష ప్రజాస్వామిక ఉద్యమ ప్రగతిని అరికట్టాలనే పథకంలో భాగం ఇది. దేశంలో యిప్పుడు విలయతాండవం చేస్తున్న ఆర్థిక, రాజకీయ సంక్షోభాన్ని సృష్టికి కారకులయిన, కేంద్ర ప్రభుత్వ నాయకులు, యిప్పుడు అన్ని ప్రజాస్వామిక సూత్రాలను కాలరాయబూనికి పూనుకున్నారు. వీరి బుద్ధులు నవిచేయటంలేదు. విస్మయంలంగా వ్యవహరిస్తున్నారు.

కేవలం అలంకార ప్రాయంగావుండాల్సిన గవర్నర్లను రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేసే సాధనాలుగా మార్చారు.

పార్లమెంటు విషయంలో రాష్ట్రపతికి వుండే హక్కుల కంటే జాతీయపరిషత్ విషయంలో గవర్నర్లకు హెచ్చు అధికారాలతో వ్యవహరించడమని తాజా ఉదాహరణ యిస్తాను. బెంగాల్‌లో ధర్మవీర చేసినట్లు రాష్ట్రమంత్రి వర్గాలను బర్తరఫ్ చేసే అధికారంగవర్నర్లకు లేదని ప్రముఖ న్యాయవేత్తలు ఇప్పుడే స్పష్టం చేశారు.

గవర్నర్ల అధికారాలు ఏమిటో స్పష్టంగా తేల్చవలసి వచ్చేటట్లు, విధానాలన్ని సమీక్షించేందుకు ఎందుకు కేంద్రప్రభుత్వం నిర్వేదించలేదో యిప్పుడు స్పష్టమయ్యింది. ఏదీ బాగ్యాలూ, రాజకీయంగా దివాళాతీసిన అయిన కాంగ్రెస్ పాలకులకు దేశ ఉన్నత న్యాయస్థానం అంటే గౌరవమేలేదు మరి రాజ్యాంగ ప్రకారం, మంత్రిమండలి తమ్ముకొను తీర్పులిచ్చినకానవలసి మాత్రమే. కాని హర్యానా, బెంగాల్ గవర్నర్లు నిగ్రహం లేకుండా ఈ ప్రకార రాజ్యాంగ సూత్రాన్ని ఎక్కడ నెత్తారు. ఇంకెగాంధి చానవ్‌ల అహంకారం వ్యవహరించారు. ఇది విరుద్ధ దర్శే గాదు. రాజ్యాంగాన్ని దాటడం కూడా.

రాజ్యాంగ విరుద్ధంగా కాదని ప్రకటించడం కాదనే దమ్ము వీరికెక్కడిది? తమ అధికారం క్రింద సైన్యం వుండటంతో, వారీ పని చేయగల్గారు. చేసిన నేరాలను తప్పించుకోనటానికి సైన్యాన్ని సాధనంగా వినియోగించుకున్నారు. సైన్యం రకపక్షే లేక పోతే ద్రోహి పి. పి. మోస్ మంత్రి వర్గం ఒక్క రోజయినా నిల్వ లేదని అందరికీ తెలుసు. ఇదే విధంగా ఇంకా కొంతకాలం కొనసాగితే, సైనిక నాయకులే, తమంతట తామే (రాజకీయవేత్తలకోసం గాక) తమకోసమే రంగ ప్రవేశం చేస్తానే ప్రమాదం కాంగ్రెస్ పాలకులకు లేకుండా పోయింది. అనేకదేశాలలో ఎటువంటి పరిస్థితుల మూలంగానే సైనిక పాలనకు మార్గం సుగమం అయ్యింది.

నవంబరు 22 వ తేదీన శాంతియుత నిరసన సభనను అనటానికి గవర్నర్ ధర్మవీర తొందరపాటుతో వ్యవహరించాడు. రాజ్యాంగ విరుద్ధంగా ఐక్య సంఘటన మంత్రివర్గాన్ని రద్దుచేసిన మరుక్షణంలోనే 144 సెక్షన్ అమలు జరిపారు ప్రజలపై తుపాకి కాల్పులు జరిపి, అరెస్టులను పూనుకొనటంతో పాటు. ఐక్య సంఘటన మంత్రులపై దాడులు జరిపారు కొట్టారు. ఐక్య సంఘటనవారు బయటికి పోయిన వారు తిరిగి రాకుండా చేయాలని గవర్నర్ ప్రయత్నం చేశాడు. ప్రజా ప్రభుత్వాన్ని రద్దు చేసినాక జాతీయ సమావేశాన్ని నిలుపుదలాన్ను. ప్రజల్ని దండించేందుకు సైన్యాన్ని అప్పుడే సిద్ధంచేసి వుందాడు. ప్రజాస్వామ్య హంతకులు. ద్రోహులు ఇంతకంటే మరో విధంగా ఎలా ప్రవర్తిస్తారు గనుక?

గత 9 మాసాలనుండి మంత్రివర్గాన్ని కూలదోయటానికి కాంగ్రెస్ నాయకులు విరామం లేకుండా యత్నాలు చేస్తూనే వున్నారు. కార్మికులు, పేదరైతులు గ్రామీణులు పరిస్థితులన్నీ మెరుగుపర్చ ప్రయత్నం పడటమనే నేరమే కాంగ్రెస్ నాయకుల ఆగ్రహానికి కారణం. రంగూన్‌లోనున్న ఎ. పి. మోస్ కాంగ్రెస్ నాయకుల తాత్పర్యతకు ముఖ్యమంత్రి అయ్యాడు గుత్త పెట్టుబడిదార్ల పెత్తనం క్రిందకు యిప్పుడు బెంగాల్ ఈడ్చబడింది.

ఇక యిప్పుడు ఏమి చేయాలనే ప్రశ్న ప్రజాస్వామ్య రక్షణకు ఇష్టపడేవారికెవరికి కంటే యిప్పుడు ప్రజలు ఐక్యంగా వ్యవహరించడమే ఈ ప్రశ్నకు సూటయిన జవాబు.

ప్రజాస్వామ్యంపై కాంగ్రెస్ పాలకులు కత్తి కట్టారు. అంతేకాదు పెత్తనాన్ని దుష్టమే ప్రారంభించారు. ప్రజానీకం ఈ దాడిని సర్వశక్తితో ప్రతిఘటించాలి. అత్యంత ఎక్కువ సంఖ్యలో ప్రజా సమీకృతం కావాలి అంతేగాదు. ఐక్య కార్యాచరణకు పూనుకోవాలి.

మూడున్న శీర్ష పోరాటాలను, వామపక్ష ప్రజాతంత్ర శక్తులు తమ సర్వశక్తుల్ని కూడా తీసుకొని ఐక్యంగా ముందుకుపోవాలి. తుదిపర్యవసానం ప్రజలదే. అందులో సందేహం లేదు.

ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ ఐక్యతకు ఉమ్మడి కృషి:

భారత్ - జెక్ పార్టీల ఏకీభావం

న్యూఢిల్లీ, నవంబరు 25

ప్రపంచ శాంతికి, సామాజికాభివృద్ధికి భంగకరంగా తయారవుతున్న సామ్రాజ్యవాదులను ప్రతిఘటించి, అరికట్టేందుకు భారత, జెకోస్లావికియా కమ్యూనిస్టుపార్టీలు తమ కృతనిశ్చయం వెలిబుచ్చాయి.

జెకోస్లావేకియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ఆహ్వానంపై, భారత కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం ఒకటి నవంబరు 13 నుండి 16 వరకు జెకోస్లావికియాలో పర్యటించింది.

ప్రతినిధివర్గానికి భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ బంద్రా రాజేశ్వరరావు నాయకత్వం వహించారు జాతీయ సమితి కార్యదర్శి, కేంద్ర కార్యవర్గ సభ్యులూ అయిన శ్రీ భూపేష్‌గుప్త యీ ప్రతినిధి వర్గంలో వున్నారు.

జెకోస్లావికియా కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రథమ కార్యదర్శి అంటోనిన్ నొవోట్నీతోనూ, కార్యదర్శి వ్లాడిమిర్ కొబ్రిలోనూ వీరు సంభాషణలు జరిపారు. కేంద్ర కమిటీ అధ్యక్షుడు ఒడిన్ కాలెస్కాతో కూడా వీరు సంభాషణలు జరిపారు

తమ ఉభయదేశాల పరిస్థితులను గురించి ఉభయ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమాలను గురించి వారు పరస్పర అభిప్రాయాలను సంభాషణలలో వెలిబుచ్చారు.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగానూ, పేద, విదేశ గుత్తపెట్టుబడిదారులను వ్యతిరేకంగానూ, సామాజిక పురోభివృద్ధికోసం, ప్రజాస్వామ్య, శాంతి శిబిరాల అభివృద్ధికి అనుకూలంగానూ, దేశంలో కార్మికుల కర్షకుల, ఇతర ప్రజాస్వామిక శక్తులఐక్యత కోసం తమపార్టీ చేస్తున్న కృషిని భారత ప్రతినిధులు వివరించారు.

అంతర్జాతీయ రాజకీయ పరిస్థితిని గురించి ఉభయ పార్టీల ప్రతినిధులూ చర్చించారు.

శాంతికి, సామాజిక అభివృద్ధికి ప్రమాదకరంగా తయారవుతున్న సామ్రాజ్యవాద శక్తులను అరికట్టేందుకుఅన్ని ప్రజాస్వామిక సామ్రాజ్యవ్యతిరేక శక్తులను కూడగట్టేందుకుతమ యీయాత్రతమిళం వెలిబుచ్చారు

అమెరికా దురాక్రమణకు వ్యతిరేకంగా వీరోచితపోరాటం సల్పుతున్న వియత్నాం ప్రజలకు తమ దృఢమైన సహాయ సహకారాలను అందచేయటానికి సంసిద్ధతను ప్రకటించారు. అమెరికా సామ్రాజ్యవాదం ప్రోద్బలంతోదురాక్రమణకు ఒడిగట్టినఇజ్రాయిల్‌ను ప్రతిఘటిస్తున్న అరబ్బు ప్రజలపట్ల కూడా వారు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.

మార్క్సిజం, లెనినిజం సిద్ధాంతాలపైన, కార్మికవర్గ అంతర్జాతీయత మీద ఆధారపడి, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఉభయులూ తమ కృత నిశ్చయాన్ని వెలిబుచ్చారు.

అందుకు దోహదంగా అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీల, కార్మిక వర్గ పార్టీల సహకార జరవటానికి, మహా సభను జరుపడం చేయటానికి ఉభయ పార్టీలు తమ సంసిద్ధతను తెలియజేశాయి.

ఉభయ ప్రతినిధి వర్గాల మధ్య సంభాషణలు అత్యంత స్నేహపూర్వక వాతావరణంలో జరిగాయి. చర్చించబడిన అన్ని సమస్యలమీదా ఉభయులూ ఏకాభిప్రాయానికి వచ్చారు.

ఉభయ కమ్యూనిస్టుపార్టీలు ఒక దాని నొకటి అర్థం చేసుకోవటానికి, ఉభయ పార్టీల మధ్య మరింత సన్నిహిత, సహకారాలు పెంపొందటానికి భారత ప్రతినిధి వర్గం పర్యటన తోడ్పడింది.

చైనాచే హిమాచల్ ప్రదేశ్ వ్యాపారుల నిర్బంధం

రెండు వారాల అనంతరం విడుదల

సిమ్లా, నవంబరు 26

హిమాచల్ ప్రదేశ్‌లో కిన్నార్ సరిహద్దు జిల్లాకు చెందిన 8 మంది వ్యాపారులను గత అక్టోబర్ ఆఖరులో రెండు వారాలపాటు టిబెట్‌లోని చైనా అధికారులు నిర్బంధించారని హిమాచల్ ప్రదేశ్ జనసమ్మేళనకారుడు నేడు పత్రికా వారితో

ఆంధ్రప్రదేశ్ ఫారెస్టు డిపార్టుమెంటు

అడవి ఫలసాయ విక్రయము

శ్రీకాకుళం డివిజనులో అమ్మి రేంజీలకు చెందిన (1) గుర్లిలం టింబరు. (2) పోలు & స్మాల్ టింబరు (3) వంటచెర్కు. (4) పాగట్ వుడ్. (5) చెరువు కూపుడు. (6) చిల్లర కలపాయం లీజు యూనిట్లు డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు శ్రీకాకుళంవారు. డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసు ఆవరణలో 4.12.1967 తేది మధ్యాహ్నం 1 గంటకు వేలం చేయబడును. పూర్తి వివరములు, వేలం జరగుతుంది, డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు శ్రీకాకుళం వారి నుండి తెలిసికోవచ్చును.

[సం.] పి. సుందరేశన్.

డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు. శ్రీకాకుళం.

ఆంధ్రప్రదేశము

అటవీ పరిపాలనా విభాగము

వేల విక్రయ ప్రకటన

కాగజ్‌నగర్ ఫారెస్టు డివిజనులకు సంబంధించిన నీది అతుల మామిలాలు జనవరి 17 మరియు 18వంగ 1968 న మధ్యాహ్నము 11 గంటలకు మందిర్యాల ఆఫీస్ హాలునందు బహిరంగముగా జరుపబడును. ఇందుకు సంబంధించిన పూర్తి వివరములు, అటవీ మండలాధికారి, కాగజ్‌నగర్‌గారి నుండి తీసుకొన వచ్చును.

డి. యస్. గంగాశేఖర్

డివిజనల్ అటవీ అధికారి. కాగజ్‌నగర్.

పశువుల వేలం నోటీసు

ఒక సంవత్సరముపైగా వయసు కలిగిన సుమారు 10 మ్యూరాతి కోడె దూడలు. కాటిల్ కంట్రోల్ పారము సిద్ధాంపురం (అనంతపురం జిల్లా)లో 6.12.1967 న తేదీ మధ్యాహ్నం 1 గంటకు ఎటువంటి పూచీ లేకుండా బహిరంగ వేలములో అమ్మబడును. బిడ్డింగ్ పాటదారులు పాటదార్లు పెట్టినట్లయితే డిపాజిట్‌గా రు. 100 చెల్లించ వలయును. ఎన్నికకాని పాటదారులకు ఈ సొమ్ము తిరిగి యివ్వబడును.

ఏ కారణము చూపకయే ఏ పశువు నైనా లేదా అన్ని పశువులను వేలం వాయిదా వేయుట, లేదా వేలం రద్దు చేయుట అధికారము పారం సూపరింటెండెంటుకు కలదు. ఎన్నిక కాబడిన పాటదారుడు పూర్తి మొత్తం వెంటనే పారం నుండి వెంటనే పశువులను తీసుకోవలయును. పశువు ధర 3% హెచ్చున వేల్పుటాక్సు విధింపబడును. ఇంకా ఇతర వివరములు సూపరింటెండెంటు కాటిల్ కంట్రోల్ పారం. సిద్ధాంపురం వారి ఆఫీసు నుండి ఏ రోజునైనా ఉదయం గం. 10-30 ల నుండి సాయంత్రం గం. 5 వరకు పొందవచ్చును.

సూపరింటెండెంటు,

కాటిల్ కంట్రోల్ పారం. సిద్ధాంపురం.

మెయునుద్దౌలా క్రికెట్ పోటీలు

కోల్ట్స్ జట్టుచే మొదటి ఇన్నింగ్సులో 245 పరుగులు

ప్రతిభావంతమైన అంబర్‌రాయ్ బాటింగ్

హైదరాబాద్, నవంబరు 26

స్టేట్ బాంక్ ఆఫ్ ఇండియా జట్టును, నవాబ్ సుల్తాన్ కోల్ట్స్ జట్టుకు ఈ రోజు ఇక్కడ ప్రారంభమైన మెయునుద్దౌలా గోల్డ్ కప్పు క్రికెట్ నేమీ ఫైనల్స్ పోటీలో కోల్ట్స్ జట్టు మొదటి ఇన్నింగ్సులో 245 పరుగులు చేసింది. అట అరయ్యే సమయానికి స్టేట్‌బాంక్ జట్టు వికెట్ నష్టపోకుండా 13 పరుగులను సాధించింది.

స్టార్‌లెట్స్ జట్టులో వి. వి. అనిల్ 50 పరుగులు (9 బౌండరీలు) అంబర్‌రాయ్ 65 పరుగులు జి. మోహన్ 34 పరుగులు చేసి ప్రేక్షకులను ఆనందపరచారు. స్టేట్ బ్యాంక్ జట్టులోని వి. వి. కుమార్. దివాకర్‌లు మంచి స్పిన్ బవులింగు చేశారు.

ఒక్కరుడు వికెట్ నష్టపోకుండా 62 పరుగులను సాధించిన కోల్ట్సుజట్టు దివాకర్ బవులింగ్ ఎత్తిపట్టల్ వికెట్లకు 108 పరుగుల దరళ చేయబడింది. దివాకర్ 36 పోవర్లలో 91 పరుగులకు 5 వికెట్లు పాధించాడు.

6వ వికెట్ కు అంబరాయ్ వెంకట రామవన్‌లుకలసి 58 పరుగులు సాధించి కోల్ట్సుజట్టును కొంతవరకు నిలబెట్టగలిగారు. అయితే వి.వి. కుమార్ విజృంభించి 5 3 పోవర్లలో 4 పరుగులకు 3 వికెట్లు ఎడగొట్టడంలో టీ విరామవరకుయానికి కోల్ట్సు జట్టు 8 వికెట్ల నష్టపోయి 177 పరుగులను మాత్రమే చేయగలిగింది. అయితే ఆఖరు వికెట్‌కు జి. మోహన్, కమలాకర్‌లు కలసి 41 పరుగులను సాధించి గౌరవప్రదమైన స్కోరు చెయ్యగలిగింది. కోల్ట్సు జట్టు తన 245 పరుగులను 302 నిముషాలు 98.2ం పోవర్లతో సాధించింది.

గుంటూరుజిల్లా హైస్కూళ్లు ఆటల పోటీల ఫలితాలు

పత్రికావిలేఖరి, నవంబరు 26

ఇక్కడ జరుగుతున్న గుంటూరుజిల్లా వికలాంగుల ఆటల పోటీలలో జూనియర్స్ బాల్‌బాడ్మింటన్‌లో పత్రికావిలేఖరి జట్టుకు తోట ఛాంపియన్‌షిప్ దక్కింది.

అఖిలభారత చెకుముకు పోటీలు

డిసెంబరు 26 నుండి

బాపట్లలో

బాపట్ల, నవంబరు 27

డిసెంబరు 26 నుండి బాపట్లలో అఖిల భారత స్థాయిలో చెకుముకు పోటీలను విశ్వ హిందూపరిషత్ కోట ప్రభాకరరావు (ఎం ఎల్. ఎ.) అధ్యక్షతన ఒక కమిటి ఏర్పాటు చేయబడింది.

ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు నెల్లిందుకు 15 లోపుగా కె. వి. రావు నత్వ నారాయణపురం అగ్రహారం, బాపట్లఅడ్రసుకు తమ దరఖాస్తులు పంపుకోవాలి.

విజేతలకు బంగారు పుంగరాలు, రజత పుతకు వెండికప్పులు ఇవ్వబడతాయి క్రీడా కారులకు ఉచిత భోజన గృహ, వసతులు కల్పించబడతాయి అప్పులను కమిటీవారే భరిస్తారు.

లంచ్‌స్కోరు

కేరళ 8 వికెట్లకు 244 పరుగులు

తిరువనంతపురం నవంబరు 27

ఇక్కడ ఆంధ్ర, కేరళ క్రికెట్ జట్లకు మధ్య జరుగుతున్న రంజీట్రోఫీ పోటీలో, ఈ రోజు ఆట ఆఖరి రోజు భోజన విరామ సమయానికి కేరళజట్టు రెండవ ఇన్నింగ్సులో 8 వికెట్ల నష్టానికి 244 పరుగులు చేయగలిగింది.

* * *

భారత్ 6 వికెట్లకు 253 పరుగులు

పర్త్, నవంబరు 27

భారత క్రికెట్ జట్టుకు, పెర్త్ అస్ట్రేలియా జట్టుకు ఇక్కడ జరుగుతున్న పోటీలో నేటి భోజన విరామ సమయానికి భారతజట్టు 6 వికెట్ల నష్టానికి 253 పరుగులు చేసింది.

దాళ్వాపంట గురించి చెనూరు రైతుల ఆందోళన

నీటి సరఫరాలో అధికార్ల అన్యాయం

అందరు నవంబరు 26

అందరు తాలూకా చెన్నూరుగ్రామరైతులు 180 మంది దాళ్వాపంట సాగుకు అనుమతిస్తూ ఇటీవల ముఖ్యమంత్రికి, అందరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుకు విజ్ఞాపన పత్రాలను పంపారు

1966 మరియు 1967 వరకు ఈ ప్రాంతపు భూములలో మొదటిపంట దెబ్బ తిన్నందున రెండవ పంటకు అనుమతి ఇచ్చారు. తిరిగి 1965-67 సంవత్సరాల మధ్యకాలంలో కూడా రెండవ పంటకు అనుమతి యిచ్చారు.

1967 వ సంవత్సరంలో తిరిగి మొదటి పంట పరిగ పండలేదు అందువల్ల రెండ పంటకు అనుమతి ఇవ్వవలసిందిగా కోరుతూ రైతులు తహసిల్దారుకు, ఆర్. డి. ఓ. కు విజ్ఞాపనలు పంపారు. ఈ భూములను తనిఖీ చేసిన ఆర్. డి. వో. మొదటిపంట పరిగ పండనందున శిస్తు రెమిషన్ గ్రాంటు చేయవలసిందిగా నవంబరు 12 న తహసిల్దారుకు సిఫారసు చేశారు.

ఈసందర్భంలో కొంతమందిగుమాస్తాలు ఓవర్సీర్లు, లెవ్ ఇన్‌స్పెక్టరు కుమ్మక్కై ఎకరానికి 3 రూపాయలు లంచం ఇచ్చిన వారికి రెండవపంటకు నీరు వదలటానికి మిగతా వారికినీరు వదలకుండ వుండటానికి నిశ్చయించుకున్నట్లు రైతులకు తెలిసింది. నీరు విడుదల చేయటానికి నిశ్చయించుకున్న భూములలో ఇదివరకు తెన్నూరు రెండవ పంట పండించబడలేదు.

ఈ అధికారులకు పై అధికారులకు పోద్బలం కూడా వున్నట్లు తెలుస్తున్నది. అందువల్ల ఎవరికీ ఏ పరస్పర నష్టము లేకుండా అందరకూ రెండవ పంటకు నీరు అందజేయబడేటట్లుగా చూడాలని రైతులు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ కలప వ్యాపారుల సంఘం ఏర్పాటు

విజయవాడ, నవంబరు 26

ఆంధ్రప్రదేశ్‌లో నున్న కలప వ్యాపారుల పదస్సు ఈ రోజు ఇక్కడ కలప వ్యాపారుల భవనంలో జరిగింది రాష్ట్రవ్యాప్తంగా కలప వ్యాపారుల సంఘం ఒకదానిని ఏర్పాటు చేయాలని ఈ సదస్సు నిర్ణయించింది.

ఇందుకుగాను, శ్రీ తాడిసర్లి మల్లికార్జున రావు (ఇందరు), కోటకూర వెంకటేశ్వర్లు (తెనాలి), కుదరవల్లి శ్రీరామయ్య (గుంటూరు), గోపు మురళీకృష్ణ అర్జు (విజయవాడ), గార్లతో ఒక అడ్‌హాక్ కమిటి ఏర్పాటు చేయబడింది.

విజయవాడకు చెందిన శ్రీ నమ్మిఉడ్డి రమణారావు కన్వీనరుగా వ్యవహరిస్తారు.

ఆంధ్రవిశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

వాల్తేరు, నవంబరు 27

1967 సెప్టెంబరులో జరిగిన క్రింది పరీక్షలలో ఉత్తీర్ణులైనవారి రిజిస్టరు నంబర్లు ఈ దిగువ ఇవ్వబడినాయి

బి. టెక్

(కెమికల్ ఇంజినీరింగ్)

పార్ట్ II

4వ సంవత్సరం

థియరీ:

ఎకనామిక్స్, బిజినెస్ ఆర్గనైజేషన్ - ఎవరూలేరు

టెక్నాలజీ నమిక్స్ - ఎవరూలేరు.

మాథమెటిక్స్ VII - 90 91 93 94 95 97 98.

థ్రోథియో మెట్రీ - 96 98

యూనిట్ ఆపరేషనర్ I - ఎవరూలేరు.

యూనిట్ ఆపరేషనర్స్ II - ఎవరూ లేరు.

హ్యూయర్స్ అండ్ మెటలర్జీ - ఎవరూలేరు

కెమికల్ ఇంజినీరిన - 92 మాత్రమే.

5 వ సంవత్సరం

మొదటి తరగతి — 104. 107.

రెండవ తరగతి — 103. 105. 106, 108, 109. 110

ఎమ్ టెక్.

[కెమికల్ ఇంజినీరింగు]

మొదటి సంవత్సరం

మొత్తంఅరియోఉత్తీర్ణులు 100మాత్రమే

పార్ట్ I (ఎ) - ఎవరూలేరు.

పార్ట్ I (బి) - 99. 101 102.

బి. ఎస్. సి.

స్పెషల్ డిగ్రీ పరీక్ష

రెండవ సంవత్సరం

కెమిస్ట్రీ (సప్లిమెంటరీ) - 85. 87.

జాదవ్‌పూర్ యూనివర్సిటీలో పోలీసుల ప్రవేశం

నిజం కాదని ప్రధానికి పి. సి. ఘోష్ లేఖ

కలకత్తా, నవంబరు 26

జాదవ్‌పూర్ విశ్వవిద్యాలయఆవరణలోకి పోలీసులు ప్రొవ్-వాన్సలర్ అనుమతిలేకుండా ప్రవేశించి విద్యార్థులను కొట్టారు అనే వార్తలు అబద్ధమని అనటం విశ్వవిద్యాలయ ఆవరణలోకి పోలీసులు వెళ్ళనే లేదని బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ పి.సి. ఘోష్ ప్రధాని ఇందిరాగాంధీకి ఈ రోజు లేఖ వ్రాశారు

ప్రధానికి, కేంద్ర విద్యాశాఖ మంత్రి శ్రీ త్రిగుణసేన్ వ్రాసిన లేఖకుంటి డాక్టరు ఘోష్ ప్రస్తావించి, జాదవ్‌పూర్ ఘటనలో గాయపడిన కలకాల అధ్యాపకునికి తగిలిన గాయాలు, పోలీసులుకొడితే అయినవనీ, ఒకవిద్యార్థి విసిరిన బాంబు మీద తగిలి ఆ గాయాలు తగిలాయని అన్నారు.

కొలంబో యూనివర్సిటీలో పోలీసు సమీకరణ

విద్యార్థుల్ని రానీయకుండా

కొలంబో, నవంబరు 26

విద్యార్థుల్ని కొలంబో యూనివర్సిటీ ఆవరణలోకిరానీయకుండా చేయటానికి ఈరోజు వందలసంఖ్యలో పోలీసు బలాలను ప్రభుత్వం సమీకరించింది. సమ్మెచేస్తున్న విద్యార్థులు ఆవరణలోకి రాకూడదని ప్రొవ్-ఛాన్సలర్ విన్న ఉత్తర్వులు జారీచేశారు.

విశ్వవిద్యాలయ ఆవరణలోకి విద్యార్థులను పోలీసులు రానీయనందుకు కొందరు గేటుముందు రోడ్డు మీద పడుకోవటానికి యత్నించారు. వారిని కూడా అక్కడినుండి పోలీసులు లాగివేశారు.

కొడవలూరు రామకృష్ణ రైస్‌మిల్లు వివాదం పరిష్కారం

నెల్లూరు, నవంబరు 27

నెల్లూరుజిల్లా, కొడవలూరులోని రామకృష్ణ రైస్‌మిల్లులో 20 సంవత్సరాలుగా పని చేస్తున్న వానుకున్నం సుబ్రహ్మణ్యం అనే డ్రయివరును దొంగతనం చేశాడనే నెపంతో మిల్లు యజమాని ఉద్యోగం నుండి తొలగించారు.

నెల్లూరుజిల్లా ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ ఏ. రామకోటయ్య నెల్లూరు లేబరు ఆఫీసరువద్ద పై సమస్యపై వివాదం తీసుకువెళ్లగా, లేబరు ఆఫీసరు కలగజేసుకొని వివాదాన్ని పరిష్కరించారు.

లేబరు ఆఫీసరుద్వారా డ్రైవరుకు మిల్లు యజమాని రు. 450 లు యిచ్చి, వివాదాన్ని పరిష్కరించుకున్నారు.

నిర్ణయించింది.

ఇందుకుగాను, శ్రీ తాడిసర్లి మల్లికార్జున రావు (ఇందరు), కోటకూర వెంకటేశ్వర్లు (తెనాలి), కుదరవల్లి శ్రీరామయ్య (గుంటూరు), గోపు మురళీకృష్ణ అర్జు (విజయవాడ), గార్లతో ఒక అడ్‌హాక్ కమిటి ఏర్పాటు చేయబడింది.

విజయవాడకు చెందిన శ్రీ నమ్మిఉడ్డి రమణారావు కన్వీనరుగా వ్యవహరిస్తారు.



ఇటీవల ఢిల్లీలో జరిగిన జాతీయ ఉపాధ్యాయ బహుమతి ప్రదానోత్సవ సభలో రాష్ట్రపతి నుండి బహుమతి అందుకుంటున్న శ్రీ మద్దులూరి రామకృష్ణ (గుంటూరుజిల్లా, బ్రాహ్మణ కోడూరు హైస్కూలు హెడ్మాస్టరు)

డిసెంబరు 18 న

బొంబాయి జౌళి కార్మిక నిరసన సమ్మె

కరువుభత్యంలో కోత పెట్టే ప్రభుత్వ యోచనకు ప్రతిఘటన

బొంబాయి, నవంబరు 27

అత్యధికమాంద్యం తదితర ఆర్థిక కారణాల సాకుతో యజమానుల వర్గం బొంబాయి కార్మికవర్గంపై దాడిచేస్తూ వుంది. కార్మికులకు యీ నాడు ముదురుతూన్న కరువుభత్యంలో కూడా యింకా కోత పెట్టడానికి మహారాష్ట్ర కాంగ్రెస్ ఎదుత్వం సిద్ధపడుతూవుంది. ఈ ఆమిరి దాడిని తిప్పికొట్టేందుకు, బొంబాయి జౌళి మిల్లుల కార్మికవర్గం సిద్ధంగావుంది. ఎదుత్వం తన కార్మిక వ్యతిరేక ప్రణాళికను అమలుపరచకపోతే, దీపావళి 18 వ తేదీన నిరవధిక సమ్మె తప్పదని నోటీసు యిచ్చింది

ఈనెల 19వ తేదీన బొంబాయిలో గిర్నీ కాంగ్రెస్ యూనియన్ ఆధ్వర్యాన వివిధ మిల్లులకు చెందిన వెయ్యిమంది కార్మిక ప్రతినిధులు సమావేశమై ఒక పెద్ద వదస్సులో యీ నిర్ణయం తీసుకున్నారు.

జౌళి పరిశ్రమ ఆర్థికమాంద్యంగానీ, మరో విధమైన నష్టకోరంగానీ వుందా అంటే అందులో పూర్తి బాధ్యత యజమాని వర్గం అక్రమ పద్ధతుల పరిణామేనని జగన్నాథం ఈ విషయాన్ని కార్మికవర్గం వివిధ సందర్భాలలో, వివిధ వేదికలమీద అతిస్పష్టంగా విమర్శించింది. గత కొంతమాసాలుగా రాష్ట్ర ప్రభుత్వం యీ ఎర్రిక యజమానులకు తోడై, యీ సంక్షోభాన్ని మరింత తీవ్రతరం చేస్తూవుంది.

మిల్లుల మూత

రాష్ట్రంలో మొత్తంమీద 18 మిల్లులను ఒక్క బొంబాయిలోనే మూసివేసింది యజమానులు మూసి వేశారు.

ఇండియన్ యూనైటెడ్ గ్రూప్‌కు చెందిన ఆరు మిల్లులను యజమానులు ఒకేసారి మూసివేశారు. వీటిలో సుమారు సంఖ్య 19 వేలు, గిర్నీ కాంగ్రెస్ యూనియన్ నాయకత్వాన జరిగిన నిరంతరాందోళన వలితంగా బాటిస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం అనే వ్యక్తంగా ఎదురుచూస్తుంది.

రాష్ట్రంలో జౌళి పరిశ్రమకు యితర ప్రదేశాలకు చెందిన షోలాపూర్ దురియా, మీంగకపుడ్, నాగపూర్ నగరాలలో కూడా ప్రభుత్వం యిదే విధంగా కొన్ని మిల్లులను కూడా నడుపుతున్నది. అయితే అక్కడ పనిచేస్తున్న కార్మికుల కరువు భత్యంలో 78 శాతం కోతపెట్టింది. కరువు భత్యం కోతను నమ్మితే తన మిల్లుల్ని తెరవబోదని ప్రభుత్వం బహిరంగంగా ప్రకటించింది. విడుదోగంతో సతమతమౌతున్న కార్మికులు పరిస్థితిని అంగీకరించారు.

బొంబాయి నగరంలో కూడా ప్రభుత్వం గత 4.5 ఏళ్లు యిదే ప్రయత్నం చేస్తున్నది. కాని కార్మికోద్యమం ఇంత కారణంగా యిది సడలలేదు. కార్మికులు కరువుభత్యం కోతను నమ్మితేనే తప్ప మిల్లుల్ని తెరవబోదని ప్రభుత్వం పట్టబట్టింది. విడుదోగంతో సతమతమౌతున్న కార్మికులు పరిస్థితిని అంగీకరించారు.

బొంబాయి నగరంలో కూడా ప్రభుత్వం గత 4.5 ఏళ్లు యిదే ప్రయత్నం చేస్తున్నది. కాని కార్మికోద్యమం ఇంత కారణంగా యిది సడలలేదు. కార్మికులు కరువుభత్యం కోతను నమ్మితేనే తప్ప మిల్లుల్ని తెరవబోదని ప్రభుత్వం ఇటీవలనే. మూతపడిన కైజర్, వస్త్రేయా మిల్లుల స్వాధీనానికి విముఖత్వం చూపుతూవుంది.

విడుదోగం పరిణామంగా యేర్పడిన కార్మికుల నిస్సహాయ స్థితి ప్రభుత్వం బలాలు దుర్వినియోగపరుచుకో జూస్తున్నట్టు గిర్నీ కాంగ్రెస్ యూనియన్ తీవ్రంగా ప్రతిపాదిస్తూ వుంది.

రాష్ట్ర ప్రభుత్వం తన నిర్ణయానికి తిరుగు లేదని చెబుతూ వుంది

ఐ. యన్. టి. యు. సి. నాయకత్వం అన్నదే పెత్తరపడింది."

ఈ స్థితిలో కాంగ్రెస్ యూనియన్ ఆధ్వర్యాన జరిగిన వదస్సు వచ్చనెల 18 వ తేదీన ఒక్కరోజు నిరసన సమ్మెకు పిలుపునిచ్చింది. అవసరమైతే నిరవధిక సమ్మెకు సిద్ధంకావలసిందిగా కార్మికవర్గాన్ని కోరింది. జౌళి పరిశ్రమను జాతీయం చేయాలని తీర్మానం చేసింది.

శిక్షణ విమానం కూలి పైలట్ మృతి

కర్నూల్, నవంబరు 26

కర్నూల్ ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన శిక్షణకు ఉపయోగించే విమానం నిన్న సాయంత్రం యిక్కడ కూలిపోగా దానిని నడుపుతున్న విద్యార్థి మరణించినట్లు ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

ప్రమాదం యెలా జరిగిందో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.

నిడదవోలు ఇండస్ట్రియల్ స్కూల్ అక్రమ మూసివేత

రాజోలు, నవంబరు 27

తూర్పు గోదావరిజిల్లా, రాజోలుతాలూకా నిడదవోలులోని కాటేజి ఇండస్ట్రియల్ స్కూలును నవంబరు 21 వ తేదీనుండి అక్రమంగా మూసివేశారు.

గత మూడు నెలనుండి నవంబరు వరకు ఆ స్కూలులో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అసలు వేతనాలు యివ్వకుండానే అక్కడి పెద్దల మీద వంతకాలు పెట్టమని ఉపాధ్యాయులను పేనేజరు నిర్బంధిస్తున్నాడు ఉపాధ్యాయులు ప్రభుత్వ స్కేలు ప్రకారం వేతనాలు యిస్తేనే వంతకాలు పెడతామని తెలియజేశారు.

గతంలోకూడా యీ స్కూలు పేనేజరు ఉపాధ్యాయులకు రు. 50 లు మాత్రం యిచ్చి, పూర్తి జీతం యిచ్చినట్లు వంతకాలు పెట్టించుకుంటున్నారని ఉపాధ్యాయులు తెలియజేస్తున్నారు.

సాంకేతిక విద్యా శాఖాధికారికి ఉపాధ్యాయులు యీ విషయాన్ని తంతి ద్వారా తెలియజేశారు వెంటనే అధికార్లు స్కూలు తెరిపించి, తమకు న్యాయం కలుగజేయవలసిందిగా ఉపాధ్యాయులు కోరుతున్నారు.

(వి. వి.)

ఏజెంటు కావలయును

పశ్చిమ గోదావరిజిల్లాలోని అన్ని తాలూకాలకు సోవియట్ పత్రికలకు తంతాలు జేర్పించుటకు (డిశంబరు 1 నుండి మార్చి 31 వరకు) నెలకు రు. 100 లు జీతముమీద కాని కమిషన్ మీద గాని పని చేయుటకు ఏజెంట్లు కావలయును.

చింతకాయల చంద్రరావు

సోవియట్ భూమి ఏజెంటు తణుకు

రు. 20/- లకే

గడియారం పొందండి

మేము ప్రారంభించిన కొత్త స్కీము ప్రకారం రు. 147/- ల విలువ గల ప్రసిద్ధి చెందిన రోమెర్ గడియారం రు. 20/- లకే పొందండి నేడే ఆర్డరు చేయండి.

రోమెర్ ఏజెన్సీస్, (L. I-15)

బాక్సు: 1441. ఢిల్లీ-6

దాళవా విత్తుల అమ్మకం

కైమంగుసీడ్స్ I. I. R. 8 మరియు I. R. 43 అను అధికసంటనిచ్చు దాళవా విత్తులు, 80% మొలక వచ్చునని పరిశుభ్రమైనవి. తాకాని కోరుకుడు.

కావలసినవారు ఈ క్రింది చిరునామాకు వచ్చి ఖరీదు చేసుకోవచ్చును.

రామినేని విత్తయ్యా

నివగంగ, బందరు.

తంతి - తపాలా శాఖ

నెల్లూరులో, తంతి తపాలాశాఖ ఉద్యోగులకు 8 క్వార్టర్లు టైపు II (రెండస్తులవి) నిర్మాణము చేయుటకు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, సివిల్ డివిజన్ (ఎ & టి) H. No. 3.4.829. బరకత్‌పురా. హైదరాబాద్ - 27 (అం. ప్ర.) వారిచే సీలు వేసిన అంబులు రేటు కాంట్రాక్టు తీసుకోరబడుతున్నది. ఎస్టిమేటు విలువ: రు. 69,422/-. కాంట్రాక్టు పారము ఖరీదు రు. 5/-. ఇతర వివరములకు 22-11-67 మరియు 29.11.67 నాటి ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడండి.

davp-710 (374) 67

ALIND CABLE

ALIND రేలును విప్పితే

ప్రథమ శ్రేణి నాణ్యతే

డి.జి.యస్ & డి రేటు కాంట్రాక్టు

ఐ.యస్.ఐ స్టర్టిఫికేషన్ మార్కు

ఫైర్ సెక్షనల్ కమిటీ అప్రూవల్

ALIND

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు

ఓరియంటల్ ఏజెన్సీస్,

153 రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్. ఆంధ్ర

ఫోను: 72739 గ్రామ్స్: "RUBSTORE"

Ac/64/



ఎక్కడ

లైఫ్‌బాయ్ వున్నదో

అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్‌తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన నట్టులో వుండ వలసిన అన్ని మరుగుజాడలే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలోగల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

అమృతాంజనం వాడి

శీఘ్రంగా నివారణ పొందండి

విరసాయకరంగా గుండె జలుబుకు, సాధారణ జలుబుకు అమోఘంగా గుణాన్నిచ్చే అమృతాంజన్ 10 రకాల ఔషధాలు చేరిన మందు. కండనొప్పికి, తలనొప్పికి, బెడుకులకుకూడా అమోఘంగా పనిచేస్తుంది. కొంచెం కొంచెమే ఉపయోగించవలసి ఉంటుంది కాబట్టి ఒక సీసా మీ కుటుంబాని కంతా నెలల తరబడి వస్తుంది.

అవసరానికి ఎప్పుడూ అమృతాంజన్ ఉంచుకోండి. అమృతాంజన్ 70 ఏళ్ళ ప్రసిద్ధిపొందిన నమ్మకమైన గృహ ఔషధం.

అమృతాంజన్ నొప్పులు జలుబుల నివారణకు 10 రకాల ఔషధాలు చేరిన మందు.



అమృతాంజన్ లిమిటెడ్

మద్రాసు • బొంబాయి • కలకత్తా • ఢిల్లీ

విశాలాంధ్ర విస్తరణ సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కొత్తగడ్డ రాజగోపాలరావు, ప్రధాన సంపాదకులు: పేరుపోరు బలరామమూర్తి. ముద్రణ: స్వతంత్ర అచ్చు ప్రెంటర్స్, విజయవాడ-1.